## గోదావరి కవితా పండుగ గోడపత్రిక ఆవిష్కరణ



**కాకినాడ,మే 26 (వార్తాప్రభ) :** శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ సిఈవో కళారత్న కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో జాతీయ కమిటీ పర్యవేక్షణ, కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 22వ తేదీన పీఆర్ ప్రభుత్వ కళాశాలలో జరుగు గోదావరి కవితా పండుగ 149 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం గోడపత్రిక జేఎన్టీయూకే వీసీ సీఎస్ ఆర్కే ప్రసాద్ ఆవిష్కరించారు. నిరంతరాయంగా తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక సిఈఓ కత్తిమండ ప్రతాప్ సేవలను ఉపకులపతి ప్రసాద్ ప్రశంసించారు. రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా కన్వీనర్ అమ్మకవి కొండేపూడి తాతబ్బాయి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎ .రాము,యువజన విభాగం కె.ప్రసన్నకుమార్ రాష్ట్ర కమిటి సభ్యులు,జిల్లా సభ్యులు తురగా సూర్యారావు సూరంపూడి సూర్యనారాయణ, జి.వి లక్ష్మీ నారాయణ, వేదుల శ్రీరామ్ శర్మ (శిరీష),తురగా సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం..

- బెల్లీ లలితక్కకు నివాళులు అర్పించిన డి.రాజారాం యాదవ్, భేరి రాంచందర్ యాదవ్




**హైదరాబాద్,మే 26 (వార్తాప్రభ) :** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలికేక బెల్లి లలితక్క స్ఫూర్తితో బీసీల సాధికారత కోసం కొట్లాడుదామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్ అన్నారు. 26వ వర్ధంతి సందర్భంగా భువనగిరిలో బెల్లి లలితక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. బెల్లి లలితక్క అందించిన స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర సాధనకు కారణమైందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ గురించి మాట్లాడినందుకే అప్పటి పాలకవర్గాల చేతుల్లో బెల్లి లలితక్కతో పాటు సాంబశివుడు, కోనపురి రాములు హత్యగావించబడ్డారని అన్నారు. ఉద్యమాలు కొనసాగినంత కాలం అమరవీరుల స్ఫూర్తి బాధితులు, పీడితుల్లో పోరాటాలను రగిలిస్తూనే ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామ్ చందర్ యాదవ్, బెల్లి చంద్రశేఖర్, కోనపూరి కవిత, శ్రీకృష్ణ యాదవ సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, అయోధ్య యాదవ్, బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు వాసు కె యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కు 15 వేలు విరాళం....



**పెనుగంచిప్రోలు, మే 26 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో గుంటూరు జిల్లా నిడుముక్కల గ్రామ వాస్తవ్యులు గడ్డిపాటి పద్మావతి కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని నిత్య అన్నదాన పథకమునకు 15,000 రూపాయలు విరాళము గా ఆలయ పాలకవర్గ సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు, వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్ధ ప్రసాదములు అందజేసినారు.

## అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు..



**కృత్తివెన్ను,మే 26 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం యండపల్లి పంచాయతీ గాంధీ నగర్ అభయ ఆంజనేయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, అలాగే కూటమి నాయకులు ప్రత్తి రాము,ఈమన చిన్నా కొప్పర్తిశ్రీరామూర్తి బత్తుల పూర్ణ,పిన్నెంటి గంగరాజు, దాసరి కృష్ణ,పి టిసత్యంబాబు, మరియు భక్తులు గ్రామస్తులు దర్శించుకున్నారు.



ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఆళ్ళగడ్డ నియోజక వర్గం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బండారు విజయ భాస్కర్ యాదవ్ ప్రమాణ స్వీకారం ఆళ్ళగడ్డ టౌన్ లో గల శ్రీకృష్ణ భగవానుడు ఆలయం లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తున్న చిత్రం. ఈ సమావేశంనకు ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య యాదవ్ అధ్యక్షత వహించారు

**–ఆళ్లగడ్డ,మే 26 (వార్తాప్రభ) :**

## ఆపరేషన్ సిందూర్' పాకిస్తాన్, ఉగ్రవాదాల మధ్య సంబంధాన్ని బయటపెట్టింది - హెూంమంత్రి అమిత్ షా

**విజయవాడ,మే 26 (వార్తాప్రభ) ::** కేంద్ర హెూంమంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా 18వ బి.ఎస్.ఎఫ్ ఇన్వెస్టిచర్ వేడుక మరియు ప్రతిష్టాత్మక రుస్తంజీ స్మారక ఉపన్యాసానికి హాజరయ్యారు. ఇది సాధారణ ప్రదర్శన కాదు, విధానాన్ని ఖచ్చితమైన వ్యూహంగా మార్చే దార్శనిక వ్యూహకర్త, ఉక్కు సంకల్పం యొక్క రాజనీతిజ్ఞుడి రాక. భారతదేశ భద్రతా నిర్మాత అమిత్ షా, భారతదేశం ఇకపై కేవలం స్పందించడం లేదని, ప్రతీకారం తీర్చుకుంటుందని నిస్సందేహంగా స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ తన ఉగ్రవాద సహకారాన్ని బయటపెడుతూ, షా ఇలా అన్నారు, "హత్యకు గురైన ఉగ్రవాదుల శవపేటికలను మోసుకెళ్తున్న పాకిస్తాన్ సైనిక అధికారుల ఉనికి అత్యంత స్పష్టమైన రుజువు, పాకిస్తాన్ ఇకపై కేవలం ఉగ్రవాద సానుభూతిపరుడు కాదు, అది దాని రక్షకుడు. ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ మరియు ఉగ్రవాదం మధ్య లోతుగా పాతుకుపోయిన సంబంధాన్ని బయటపెట్టింది. దశాబ్దాలుగా, భారతదేశం పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంది, అనేక సంఘటనలకు సమాధానం ఇవ్వబడలేదు. కానీ 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాకతో అది మారిపోయిందన్నారు.మే 8న ప్రారంభించబడిన ఆపరేషన్ సిందూర్, ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని శత్రు భూభాగం లోపల ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఇది ప్రధాని మోడీ యొక్క అచంచలమైన రాజకీయ సంకల్పం, భారతదేశ నిఘా యంత్రాంగం యొక్క ఖచ్చితత్వం మరియు మన సాయుధ దళాల ప్రాణాంతక బలానికి శక్తివంతమైన ప్రదర్శన. సాహసోపేతమైన చర్యలో, మన దళాలు 100 కిలోమీటర్లు లోపలికి చొచ్చుకుపోయి పాకిస్తాన్‌కు అద్దం పట్టాయి. బి.ఎస్.ఎఫ్ సిబ్బంది కూడా ముందు వరుసలో దృఢంగా నిలిచారు, ఒక్క అంగుళం కూడా వెనక్కి తగ్గకుండా, బాంబులతో బుల్లెట్లకు



సమాధానం ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మరియు హెూంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో,బి.ఎస్.ఎఫ్ సిబ్బంది ధైర్యం మరియు అంకితభావం మన సరిహద్దులను భద్రపరచడంలో కీలకమైనవి. యుద్ధ సమయంలో లేదా శాంతి సమయంలో అయినా,బి.ఎస్.ఎఫ్ తన విధిని ఎప్పుడూ విస్మరించలేదు, అది ఉప-సున్నా ఉష్ణోగ్రతలలో లేదా 45C వేడిలో అయినా, లడఖ్ ఎత్తులలో లేదా ఎడారి మైదానాలలో. బియస్ ఎఫ్ మరియు అన్ని పారామిలిటరీ దళాలు దేశ సరిహద్దులను రక్షించడానికి దృఢంగా కట్టుబడి ఉన్నాయి.భారతదేశం యొక్క మొదటి బి.ఎస్.ఎఫ్. డైరెక్టర్ జనరల్, కె.ఎఫ్ రుస్తమ్‌జీకి నివాళులు అర్పిస్తూ, 1965లో 25 బెటాలియన్ల నుండి నేడు 192 బెటాలియన్లకు దళం యొక్క అద్భుతమైన వృద్ధిని షా ప్రతిబింబించారు.

## మాజీ మంత్రి కాకాణి అరెస్టును ఖండించిన వైసిపి నాయకులు శామ్యూల్

**పెనుగంచిప్రోలు,మే 26 (వార్తాప్రభ) :** ఎవరో ఇచ్చిన అబద్ధపు వాం గ్మూలం ఆధారంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని అరెస్టు చేయడం దుర్మార్గం అన్ని రాష్ట్ర వైసిపి ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి కన్న మాల, శామ్యూల్ అన్నారు, నిన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి ని అరెస్టు చేశామని పోలీసు ధృవీకరించారు. నిన్న మధ్యాహ్నం 2:00 గంటలకు గోవర్ధన్ రెడ్డి ని అరెస్టు చేస్తే ఎక్కడ ఉంచారు, ఎక్కడికి తీసుకెళ్తున్నారు అన్న కనీస సమాచారం కూడా లేకుండా గోప్యంగా ఉంచడం చట్ట విరుద్ధమని మాజీ మంత్రిగా పనిచేసిన ఒక వ్యక్తిని అరెస్టు చేసినప్పుడు కనీస సమాచారం ఇవ్వాలన్న బాధ్యత పోలీసు డిపార్ట్మెంట్ పై లేకపోవడం బాధ్యత రాహిత్యమేనని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎప్పుడూ ఈ విధంగా అక్రమ



కేసులు నమోదు చేయడం జరగలేదని, గతంలోజగన్ ప్రభుత్వం లో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదని, ఇది మంచి పద్ధతి కాదని కన్నమాల శామ్యూల్ ఖండించారు, కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసు విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చట్టబద్ధంగా పోరాటం చేస్తుందన్నారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి క్లీన్ చిట్ తో బయటికి వస్తారని నమ్మకం తమకుందని, అన్నారు,కాకాణి గోవర్ధనరెడ్డి పై వ్యక్తిగత కక్షలు, అరెస్టులు దారుణం అన్ని ప్రజలన్నీ గమనిస్తున్నారు, తగిన బుద్ధి చెప్పే రోజు అతి త్వరలోనే ఉంది అని అన్నారు. ఈరోజు ప్రతిపక్ష పార్టీ నేతలు అధికార పార్టీ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తున్నారన్న ఒకే ఒక్క కారణంతో వారిపై అక్రమ కేసులు పెట్టి ప్రజలను కూడా భయభ్రాంతులను గురి చేస్తున్నారని ఇది అప్రజాస్వామ్యకం అన్నారు.

## ఆంధ్రా యూనివర్శిటీలో 'ఆదిత్య' విద్యార్థుల ర్యాంకులు



**కాకినాడ,మే 26 (వార్తాప్రభ) :** యూనివర్శిటీ ర్యాంకు లైనా,కేంపస్ ప్లేస్మెంట్స్ అయినా ఆదిత్య విద్యార్థులే రారాజు అని మరొకసారి నిరూపించారు.ఆదిత్య ఫైనల్ ఇయర్ డిగ్రీ విద్యార్థులు, విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ డిగ్రీ కోర్సు వివిధ విభాగాలలో యూనివర్శిటీ ఫలితాలలో 1, 2, 3 ర్యాంక్లను మొత్తం 12 ర్యాంకులను ఆదిత్య డిగ్రీ విద్యార్థులే కైవసం చేసుకున్నారు.బి.సి.ఏ. విభాగం నుండి దున్నా ధనలక్ష్మి 1వ ర్యాంకు (9.53 సిజిపిఏ), అమూర్ పావని 2వ ర్యాంకు (9.51 సిజిపిఏ), పెన్మత్స క్యాతిశ్రీ 2వ ర్యాంక్ (9.51 సిజిపిఏ), బొడుపు శిరీష 3వ ర్యాంకు (9.50 సిజిపిఏ), గంగు రిపిక 3వ ర్యాంకు (9.50 సిజిపిఏ )ను మొదటి మూడు స్థానాలు ఆదిత్య డిగ్రీ బిసిఏ విద్యార్థులు కైవసం చేసుకోగా, బిబిఏ విభాగం నుండి కోరిపోలు మహిత 2వ ర్యాంకు (9.04 సిజిపిఏ), వానపల్లి మౌనిక 3వ ర్యాంక్ (9.1 సిజిపిఏ), గుండ్రు వెంకట సాయి కీర్తి 3వ ర్యాంకు (9.0 సిజిపిఏ), బి.ఎస్ సి. విభాగం నుండి మండల యమున 1వ ర్యాంకు (9.74 సిజిపిఏ), సత్తి మోనిక విషాల్ 3వ ర్యాంకు (9.72 సిజిపిఏ), బి.కామ్ విభాగం నుండి పల్లేటి పల్లవి 3వ ర్యాంక్ (8.96 సిజిపిఏ), ప్రిసింగ్ హరిప్రియ 2వ ర్యాంక్ (8.96 సిజిపిఏ) మొత్తంగా బిసిఏ విభాగంలో 5 ర్యాంక్లు, బిబిఏ విభాగంలో 3 ర్యాంకులు, బిఎస్ సి విభాగంలో 2 ర్యాంకులు, బి.కామ్ విభాగంలో 2 ర్యాంకులు కైవసం చేసుకున్నారు. యూనివర్శిటీ పరీక్షలో అత్యధిక ర్యాంకులను సాధించిన ఆదిత్య డిగ్రీ విద్యార్థులను ఆంధ్రాయూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్. ధనంజయ రావు అభినందనలు తెలియజేసారు. యూనివర్శిటీ పరీక్షలలో అత్యధిక ఉత్తీర్ణత సాధించడంతోపాటు మొదటి 3 ర్యాంకులు కూడా ఆదిత్య విద్యార్థుల కైవసం అయినందున ఆదిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలు ఉన్నతమైన విద్యాప్రమాణాలు, అధ్యాపకుల కార్యదక్షతను కొనియాడారు.ఆంధ్రా యూనివర్శిటీ పరీక్షలలో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించడం తమ యూనివర్శిటీ గర్వకారణమని తెలియజేసారు. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి యూనివర్శిటీ ర్యాంక్లతో మరియొకసారి తమ విద్యార్థుల సత్తా చాటినందుకు విద్యార్థులను కొనియాడారు. ఆదిత్య డిగ్రీ,పిజి కళాశాలల సెక్రటరీ డాక్టర్ సుగుణ రెడ్డి డిగ్రీ విద్యార్థులు యూనివర్శిటీ పరీక్షలలో అత్యధిక ఉత్తీర్ణతతోపాటు మొత్తం 12 ర్యాంకులు కూడా ఆదిత్య విద్యార్థులకే వచ్చినందుకు అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకబృందాన్ని కొనియాడారు.ఆదిత్య డిగ్రీ కళాశాల సెక్రటరీ డాక్టర్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థుల యూనివర్శిటీ ర్యాంక్లలో ఎక్కువ ర్యాంకులతో పాటు అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. 2024-25 విద్యాసంవత్సరంలో ఇప్పటివరకు 15120 కేంపస్ ప్లేస్మెంట్స్ కైవసం చేసుకోవడమే కాకుండా విద్యా ప్రమాణాలలో కూడా మొదటి స్థానాలలో నిలిచినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేస్తూ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులకు ప్రసంసలు తెలియజేసారు.

## రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులను కట్టడి చేయండి..

- క్యాన్సర్ కంటే ప్రమాదంగా విద్యా వ్యాపారం విస్తరణ
- ప్రజాప్రతినిధులారా..! స్పందించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లండి.
- ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఎంపీలకు,మంత్రుల కు,
- డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.

**అనంతపురం,మే 26 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో విద్య ఒక వ్యాపారం అయ్యింది. విద్య ను వ్యాపారం చేస్తూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ను నాశనం చేస్తున్నారు, కానీ ఏమి పట్టనట్టు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. ఇంకా ఆ సంస్థల వ్యాపార ప్రచారం కోసం మంత్రులు, అధికారులు, పోటీ పడుతున్నారు.ఇలాంటి పరిస్థితులను ఆసరా చేసుకొని రకరకాల కాన్సెప్ట్ ల పేరుతో పెద్ద ఎత్తున వ్యాపార ప్రకటనలు ఇస్తూ పిల్లల తల్లి తండ్రుల ను




ఆర్థికంగా దివాళా తీయిస్తూ వీరు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. కానీ ఏ ఒక్కరూ ఇది తప్పు అని కానీ ఇంత పెద్ద ఎత్తున విద్య వ్యాపారం జరుగుతున్నా కూడా ప్రశ్నించే పరిస్థితి లేదు.ఒక వైపు ప్రభుత్వం అదీనంలో నడుస్తున్న విద్య సంస్థలను విధ్వంసం చేసి, పేద మధ్యతరగతి ప్రజల జీవితాలను చిన్నభిన్నం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల లో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టి డబ్బులు పంపిణీ చేయడం జరుగుతుంది. కానీ ప్రజలు కోరుకుంటున్న, రాజ్యాంగం లో పొందు పరచిన నాణ్యమైన ఉచిత విద్య మాత్రం దక్కదు. ఇది అలుసు గా తీసుకొన్న ప్రయివేట్, కార్పొరేట్ విద్య సంస్థల యాజమాన్యం ఫ్రీ నర్సరీ కే ఒక లక్ష నుంచి మూడు లక్షల రూపాయల ను రాష్ట్రం లో వసూల్ చేస్తున్నారు. ఇలా ఇది ఒక కాన్సర్ కంటే ప్రమాదంగా విద్య వ్యాపారం విస్తరణ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టా వేయాలి, అందుకే ప్రతి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న విద్యా సంస్థల దోపిడీ పైన వారు చేస్తున్న ప్రకటనల పైన, ఆ స్కూల్స్, కాలేజ్ లలో ఉన్న సౌకర్యాల పట్ల, వారు నియమించిన టీచర్ల అర్హత పైన దృష్టి సారించి, ఫీజుల కట్టడి కి అసెంబ్లీ లో చట్టం చేసుకొని ప్రజలను ఈ ఫీజుల నుంచి విముక్తి చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు. డా.పోతుల నాగరాజు రాష్ట్రములోని అన్ని పార్టీ ల ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రము లో ప్రతి గ్రామం లోను ప్రభుత్వం పాఠశాల లను ఏర్పాటు చేసి 2014 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రం లో రద్దు చేసిన ఉపాధ్యాయ పోస్ట్ లను కొనసాగించాలని, ప్రతి సబ్జెక్టు కు ఉపాధ్యాయ పోస్ట్ ను మూడవ తరగతి నుంచే నియమించాలని, స్కూల్స్, కాలేజ్, యూనివర్సిటీ లలో మౌలిక వసతులు కల్పించి, టీచింగ్ పోస్ట్ లను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు..

## మచిలీపట్నం డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా పి.వి. మాధవేంద్రరావు

**చల్లపల్లి/అవనిగడ్డ,మే 26 (వార్తాప్రభ) :** రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నికలలో భాగంగా జరిగిన మచిలీపట్నం డివిజన్ పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షులుగా పివి మాధవేంద్రరావు, జాయింట్ సెక్రటరీగా కే రామ కోటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మచిలీపట్నంలో డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఎన్నిక జరిగింది. డివిజన్ పంచాయతీ అధికారి సీతారామయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తున్న పీవీ మాధవేంద్రరావు అధ్యక్షులుగా, మెరకనపల్లి పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న కే రామ కోటేశ్వరావు జాయింట్ సెక్రెటరీ గా, కార్యవర్గ సభ్యులుగా మోహనకృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 17 మంది కార్యవర్గ



సభ్యులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు. రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధి జీటీవీ రమణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సలహా కమిటీలో సభ్యులుగా "తెన్నేటి"

**న్యూఢిల్లీ,మే 26 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వం ఆయుష్ మంత్రిత్వ శాఖ సలహా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను శాశ్వత ప్రత్యేక ఆహ్వానిత సభ్యుడిగా నియమితులయ్యారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో తెలిపింది. ఈ కమిటీకి ఆయుష్ మంత్రిత్వ శాఖ స్వతంత్ర బాధ్యతల మంత్రి



ప్రతాపరావు గణపతిరావు జాధవ్ అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆయుష్ మంత్రిత్వ శాఖ కమిటీలో కీలక బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ నియామకం ద్వారా ఆయన ఆయుర్వేదం, యోగా, నాచురోపతి, యూనానీ, సిద్ధ, హెూమియోపతి వంటి సాంప్రదాయ వైద్య విధానాల ప్రోత్సాహంలో పాలుపంచుకోనున్నారు.

## శ్రీ తిరుపతమ్మ గోశాల, గోసంరక్షణ కు రు.20 వేలు విరాళం



**పెనుగంచిప్రోలు,మే 26 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం గోశాల గోసంరక్షణ కు ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం కొప్పూరు గ్రామం వాస్తవ్యులు తాళ్లూరి నారాయణ, రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని గో సంరక్షణకు 20,000 రూపాయలు విరాళముగా ఆలయ అధికారులకు సోమవారం అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్ధ ప్రసాదములు అందజేసిన్నారు.

## హై స్కూల్ అభివృద్ధికి సహకరించాలి



**తిరువూరు,మే 26 (వార్తాప్రభ) :** తిరువూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గానుగ పాడు తరగతులు ప్రస్తుతం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోనే నిర్వహించబడుతున్నాయని, దాతలు ఇచ్చిన స్థలంలో నూతన భవన నిర్మాణం పూర్తి అయిందని, ప్రాథమిక పాఠశాల ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా మారినందున, ఈ విద్యా సంవత్సరం నుండి హై స్కూల్ తరగతులని నూతన భవనంలో నిర్వహించడానికి, పరిశీలించి తగిన అనుమతులు మంజూరు చేయాలని పాఠశాల తల్లి దండ్రుల సభ్యులు కె. సత్యం, టి. జమలయ్య, కె. చిన వెంకట రత్నం, పాఠశాల ఉపాధ్యాయుడు యం. రాం ప్రదీప్ సోమవారం ఎం. పి. డి. ఓ సి హెచ్. రవి బాబు, మండల డిప్యూటీ తహసీల్దార్ వై. నాగమణిలను వినతి పత్రం ద్వారా కోరారు.

## చేపల చెరువుల నిర్వాహకులపై కేసు నమోదు

- జిల్లా ఫిషరీస్ అధికారి వి పెద్దిబాబు



**విస్సన్నపేట,మే 26 (వార్తాప్రభ) :** చంద్రుపట్ల గ్రామపంచాయతీ పరిధిలో కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకం చేస్తున్న వారిపై జిల్లా ఫిషరీస్ అధికారి వి పెద్దిబాబు జీవో నెంబర్ 56 ప్రకారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ప్రత్యక్షంగా పరిశీలించి చట్ట ప్రకారం సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## చేపలకు కోళ్ల వ్యర్థాలు వినియోగం జరిగితే చట్ట ప్రకారం చర్యలు

- జిల్లా ఫిషరీస్ అధికారి వి పెద్దిబాబు



**విస్సన్నపేట,మే 26 (వార్తాప్రభ) :** చంద్రుపట్ల గ్రామపంచాయతీ పరిధిలో కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకం చేస్తున్న వారిపై జిల్లా ఫిషరీస్ అధికారి వి పెద్దిబాబు జీవో నెంబర్ 56 ప్రకారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ప్రత్యక్షంగా పరిశీలించి చట్ట ప్రకారం సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## కాళేశ్వరం ఇష్యూను పక్కదారి పట్టించేందుకే కవిత లేఖ నాటకం

### డిసిసి ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్

**వేములవాడ, మే, 26:(వార్తా ప్రభ)** కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిన కేసీఆర్ కుటుంబ సభ్యులు దోషులుగా తేలి జైలుకు వెళ్లే సమయం ఆసన్నమవుతున్న తరుణంలో ఇష్యూను డైవర్ట్ చేసేందుకు, రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ డైరెక్షన్లో ఫ్యామిలీ షో నడుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు సంగ స్వామి యాదవ్ ఆరోపించాడు. బి.ఆర్.ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం స్వామి యాదవ్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ కవిత లేఖ ఒక పెద్ద కట్టు కథ అని, రాష్ట్ర ప్రజలతో పాటు మీడియా దృష్టిని కాళేశ్వరం ఇష్యూ నుండి మళ్లించేందుకే కవిత లేఖ విషయం బయటకు వచ్చిందని ఇదంతా కేసీఆర్ డైరెక్షన్ లోనే నడుస్తుందని, ఈ ఇష్యూపై ఎవరు మాట్లాడవద్దనీ తాజాగా కేసీఆర్ పార్టీ శ్రేణులకు ఇచ్చిన సూచననే నిలువెత్తు సాక్ష్యమని అన్నాడు. వాస్తవానికి కేసీఆర్ కుటుంబంలో ఎలాంటి గొడవలు లేవని కేవలం డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వారు చేసినా తప్పులను కప్పి పుచ్చుకోవడం కొరకు, ప్రజల్లో డ్యామేజ్ కాకుండా ఉండేందుకు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారనీ, రాష్ట్ర ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని, ఆరు గ్యారెంటీల అమలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, దీంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, ఇది చూసి ఓర్వలేని ట్విట్టర్ టిల్లు కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై, సీఎం రేవంత్ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డాడు. సీఎం రేవంత్ రాజీనామా చేయాలని కేటీఆర్ అనడం విడ్డూరంగా ఉందని, అసలు లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మింగిన కేసీఆర్ అండ్ ఫ్యామిలీ మొత్తం రాజకీయాలకు శాశ్వతంగా రాజీనామా చేయాలే తప్పితే ప్రజా నాయకుడు, అభివృద్ధి ప్రధాత సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయాలో చెప్పాలని కేటీఆర్ కు సవాలు విసిరాడు. ఏది ఏమైనా, ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ పార్టీకి ఇక స్థానం లేదని, రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీపై గానీ, తమ నాయకులపై గానీ బి.ఆర్.ఎస్ నాయకులు అర్థంపర్థం లేని వ్యాఖ్యలు సహించేది లేదని ఘాటుగా హెచ్చరించాడు. మీరు చేసే తప్పుడు వ్యాఖ్యలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ కాంగ్రెస్ పార్టీ సైన్యం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశాడు.

## జమిలి ఎన్నికల ద్వారానే అభివృధి సాధ్యం



**ఆసిఫాబాద్ మే, 26:(వార్తా ప్రభ)** జమ్లి ఎన్నికలు జరుగుతునే దేశం మరింత అభివృధి లో ముందుకు వెళుతుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు అన్నారు,సోమవారం జిల్లా కేంద్రంలోని భాజపా కార్యాలయంలో ఉద్యోగులు ,మేధావులు,వ్యాపారస్థులు,ప్రజలు,సీనియర్ అడ్వికేట్ లు,వైద్యులు,విద్యా ర్థుల చే ఎన్నికలపై అభిప్రాయాలను సేకరించారు,ఈ కార్యక్రమానికి భాజపా జిల్లా అధ్యక్షులు ధోనీ శ్రీశైలం తో కలిసి మాట్లాడారు దేశం లో వేరూ వేరుగా ఎన్నికలు చేపట్టడం ద్వారా ఆర్థిక భారం చాలా పేరుతుందని,అలాగే ఎలక్షన్ నోటిఫికేషన్ ద్వారా ఆ సమయాలలో అభివృధి ,సంక్షేమం ఆగిపోతుందని అన్నారు,ఒకే దేశం ఓకె ఎన్నిక చేపట్టడం ద్వారా ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని, అభివృద్ధిలో దేశం ముందుకు వెళుతుందని అన్నారు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృధి పరచడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని అన్నారు,ఒకే దేశం ఓకె ఎన్నికపై వారి నుండి అభిప్రాయ సేకరణ చేపట్టారు,ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు అరిగెల మల్లికార్జున్,కోట్నాక విజయ్,సొల్లు లక్ష్మి,దీపక్ రావ్,ప్రసాద్ గౌడ్,సుంకరి పెంటయ్య,తదితరులు ఉన్నారు

## పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.10 వేల ఆర్థిక సహాయం

**రామగుండం మే, 26:(వార్తా ప్రభ)** రామగుండం నియోజకవర్గం 33వ డివిజన్ పరిధిలోని పరశురాం నగర్ కు చెందిన దొంతరాజు అకస్మాత్తుగా పక్షవాతం బారిన పడ్డాడు. టీఎంఎస్ ట్రీట్మెంట్ తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చని వైద్యులు చెప్పారు కానీ ఆ వైద్యం ఖర్చుతో కూడుకున్నది. కొంతవరకు స్థానికులు, మిత్రుల సహకారంతో చికిత్స జరుగుతుంది. ఇంకా వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పరిస్థితి తెలుసుకొని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ఆర్ఐ వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను రాజుకు అందించాల్సిందిగా వీహెచ్ఆర్ టీం సభ్యులకు ఆదేశించారు. ఆయన ఆదేశంతో ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులందరూ రాజు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి డివిజన్ విహెచ్ఆర్ ఫౌండేషన్ ఇంచార్జ్ గడ్డం ప్రశాంత్ చేతుల మీదుగా ఆ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా డివిజన్ స్థానికుడు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ ఎక్కడో అమెరికాలో ఉండి కూడా రామగుండం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు చేతనైన సాయాన్ని అందిస్తున్న హరీష్ రెడ్డికి డివిజన్ తరపున, అలాగే రామగుండం నియోజకవర్గ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తప్పకుండా రాజు భవిష్యత్తులో పూర్తిగా కోలుకున్న తర్వాత హరీష్ రెడ్డిని కలిసి వారి కృతజ్ఞతలు తెలియజేస్తారని, రానున్న రోజుల్లో నిరుపేదలకు ఇలాంటి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఫౌండేషన్ ముందుకెళ్లాలని, తప్పకుండా సమాజం కోసం మంచి చేసే కార్యక్రమంలో నాతో పాటు అందరం వీహెచ్ఆర్ ఫౌండేషన్ కు పూర్తి సహకారాన్ని అందిస్తామని, త్వరలో రామగుండంకు రాబోతున్న హరీష్ రెడ్డికి 33వ డివిజన్ తరపున ముందస్తుగా స్వాగతాన్ని తెలియజేస్తున్నామని, అలాగే అభాగ్యులకు అవసరమైన సాయాన్ని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న హరీష్ రెడ్డికి స్థానికంగా ఉన్న రామగుండం వీహెచ్ఆర్ టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని తెలిపారు.

## శవాలను చూసి రాజ్యం భయపడడం సిగ్గుచేటు

- స్పష్టం చేసిన జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు.
- మావోయిస్టు మృతదేహాలను వెంటనే కుటుంబ సభ్యులకు లేదా బందువులకు అప్పజెప్పాలని డిమాండ్.
- ఆదివాసి సంఘీభావ హక్కుల వేధిక పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమం.





**జవహర్ నగర్, మే, 26:(వార్తా ప్రభ)** మే-21 న జరిగిన నారాయణపూర్ ఎన్ కౌంటర్లో చనిపోయిన మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో పాటు మరికొందరి మృతదేహాల పట్ల కేంద్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల బీజేపీ ప్రభుత్వ పాలకులు అనుసరిస్తున్న అవమానియా అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సోమవారం రోజు ఆదివాసి సంఘీభావ హక్కుల వేధిక ఇచ్చిన పిలుపులో బాగంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత ఆధ్యక్షతన మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాజీనగర్ పరిధిలో గల డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావు విగ్రహాల ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రజా కవి, రచయిత, కళాకారుడు ఎస్.కె.మీరా, సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, బీఎస్పీ బిర్రు యాకస్వామి, గుగ్గిల్ల సుప్రియరెడ్డి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎం.డి.పాషామియా, బహుజన సత్త పార్టీ బండకింది సింగరయ్య గౌడ్, సిపిఐ మహిళా, ఏ.ఐ.టి.యు.సి. కె.బేబక్క, డి.మల్లిక, డి.నగేష్, ఎం.రాములు మరియు ఇఫ్టూ షేక్ షావలి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. ఈసందర్భంగా ఈ నెల 21 తారీఖున జరిగిన ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ ఎన్ కౌంటర్ లోని మృతదేహాలను సంభందిత బందుమిత్రులకు అప్పగించడంలో కేంద్రం లోని బీజేపి, చత్తీస్ ఘడ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. ఈ రోజుకి కూడా ఛత్తీస్ గడ్ పోలీస్ మావోయిస్టు పార్థివ దేహాలను అప్పజెప్పడంలో జరుగుతున్న జాప్యం వెనుక శవాలను చూసి రాజ్యం భయపడడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ విషయంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. శవాల పట్ల అనుసరిస్తున్న కనీస మర్యాదను, బాధ్యతను కూడా పాటించక పోవటాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. గత ఐదు రోజులుగా శవాల కోసం బంధుమిత్రులు హాస్పిటల్ వద్ద పడిగాపులు పడుతున్నారని గుర్తుచేశారు. మృత దేహాలను తీసుకెళ్ళడానికి వచ్చిన అంబులెన్స్ డ్రైవర్లను బెదిరింపులకు పాల్పడడమే గాక, వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించడం భారత రాజ్యాంగ స్ఫూర్తికే మాయనిమచ్చ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడ అక్కడి చత్తీస్ ఘడ్ పోలీసులు పట్టించుకోకుండా పోవడాన్ని ఆవేదన చెందారు. వారి పార్థివ దేహాలను అప్పుడు, ఇప్పుడు, మరి కాసేపట్లో ఇస్తాం అని కాలయాపన చేయడం తప్ప మానవత్వం మానవత్వాన్నే మంట కలపడం అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శవాలను అప్పగిస్తే, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో శాంతి భద్రత సమస్యగా మారుతుందని, కాబట్టి సంబంధిత బందుమిత్రులు అంత్యక్రియలు అక్కడే చేసుకోవాలని బెదించడాన్ని రాజ్య పోలీసు, భద్రతా దళాల డొల్లతనం ఏమిటో స్పష్టంగా అర్థం అయ్యిందని ఎద్దేవ చేశారు. మార్చురీలో శవాలు కుళ్ళిపోతున్నాయని, వాటికి సరైన భద్రతను, జాగ్రత్తలు తీసుకోక పోవడం మూలన అవి పూర్తిగా కుళ్ళిపోయే పరిస్థితికి నెట్టివేశారని అన్నారు. తమకు శవాలను అప్పగించండి, హైకోర్టు ఆర్డర్ కూడా ఉందని శ్రీకాకుళం ఎస్పీని అడిగితే, ఆయన హైకోర్టు ఉత్తర్వులను చెత్త కాగితం లాగా పక్కన పడవేశారని బాదిత బందుమిత్రులు ఆరోపిస్తున్న క్రమంలో ఎస్పీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రదాని నరేంద్రమోదీ, అమిత్ షా ప్రభుత్వం తమ మనువాద సిద్ధాంతిన్ని అమలు చేసే క్రమంలో భిన్న అభిప్రాయాలు, రాజకీయ విశ్వాసాలతో ఉన్న వారి పట్ల ఇంత అమానవీయంగా వ్యవహరించడం పౌర ప్రజాస్వామిక హక్కులకే భంగకరమని మండిపడ్డారు. ఇప్పటికైన మించి పోయినది ఏంలేదు వెంటనే ఆపరేషన్ కగార్ ఎత్తివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, శవాలను వెంటనే సంబందిత బందువులకు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ నినదించారు. నిరసన కార్యక్రమం అనంతరం వారం రోజుల కిందట తీవ్ర మోకాలి నొప్పితో బాదపడుతూ, ఆపరేషన్ చేయించుకున్న జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ కమిటీ వైస్ చైర్మన్, కార్మిక మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ మస్తాన్ బీని పరామర్శించిన బీఎస్పీ బిర్రు యాకస్వామి, గుగ్గిల్ల సుప్రియరెడ్డి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ఇఫ్టూ షేక్ షావలి, జర్నలిస్ట్ కొన్నె వేణు తదితరులు పరామర్శిస్తూ మస్తాన్ బీ ఆరోగ్యంగా వెంటనే కోలుకోని, తిరిగి ప్రజా ఉద్యమలలో చురుగ్గా పాల్గొనాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.

## గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు

### కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మే 26 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామం లో రూ 40.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కాలనీ వాసులు మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అదే విధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,గిరి, రమేష్,రంగస్వామి ,చంద్రశేఖర్,సాయి కుమార్,క్రాంతి ,శ్రీధర్,దిలీప్, శ్రీనివాస్,విజయ్, వినయ్ మల్లికార్జున,పండు,రమేష్, వెంకట్,చంద్రశేఖర్ ,సాయికుమార్,క్రాంతి ,శ్రీధర్,దిలీప్,శ్రీనివాస్, విజయ్,వినయ్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,నల్లగండ్ల గ్రామం వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ చైతన్యంతో నే రాజ్యాధికారం

### యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్




**గద్వాల మే 26 (వార్తప్రభ )**యాదవ విద్యావంతుల వేదిక జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని లోపాముద్ర పీపుల్స్ స్కూల్ లో జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అనిమోని మహేందర్ యాదవ్ అధ్యక్షతన రాజకీయ చైతన్య అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బైకాని బాలు యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ యాదవ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం - సమకాలీన రాజకీయాలు యాదవులు పాత్ర అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, స్వాతంత్రానికి ముందు నుండి ఈ నాటి కాలం వరకు యాదవులు వెనుకబాటుకు కారణాలను తెలియపరుస్తూ చదువులేకపపోవడం వల్లనే ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబాటుకు గురిఅయ్యామని, అందుకోసం హైదరాబాద్ లో యాదవ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయబోతున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల కోసం, ఉన్నత చదువులకోసం, గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇ.డ్ల్యూ.ఎస్. గూర్చి తెలుపుతూ బి.సి.లకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాలని, కుల గణన చేసి దామాషా పద్దతిలో రిజర్వేషన్ లు అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల సంఘాల స్వతంత్రత - ప్రాధాన్యత అనే అంశంపై డా.బైకాని బాలు యాదవ్ , యాదవ సమాజంలో మూఢనమ్మకాలు - బాల్యవివాహాలు అనే అంశంపై జుర్రు నారాయణ యాదవ్ , భూభారతి అంశంపై వై.రవికుమార్ యాదవ్, ఆదునిక పద్దతుల్లో - గొర్రెల పెంపకం అనే అంశంపై పాలమూరు జిల్లా అధ్యక్షులు అంజన్న యాదవ్, ఉపన్యసించి యాదవుల్లో అవగాహన చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బండల వెంకట్రాములు యాదవ్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గొల్ల వెంకటేష్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కావలి నర్సింహులు, మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్, నాగేందర్ యాదవ్, తుమ్మల నర్సింహులు యాదవ్, అంజన్న, మోహన్, రవిశంకర్ వెంకటేష్, రామకృష్ణ, శ్రీనివాసులు,పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఎంపికైన కావాలి నర్సింహులు ని సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు... వేగవంతంగా స్పీడ్ ఆఫ్ చేయాలి- జిల్లా కలెక్టర్సత్య ప్రసాద్

**జగిత్యాల, మే 26 (వార్తప్రభ ):**జిల్లాలో వారి ధాన్యం కేంద్రాలలో ఉన్నటువంటి ధాన్యము ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు ఆదేశించారు . సోమవారం రోజున జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం,సోమన్ పల్లి గ్రామంలోని, ధర్మపురి మండలం లోని జైన గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యం కేంద్రాల్లో తడిసినటువంటి ధాన్యము ఆరబోసి మ్యాచర్ వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు వెంటనే తరలించాలని కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లర్లకు పంపించాలని అధికారులకు ఆదేశించారు ప్రతిరోజు మిల్లులకు పంపాలి. రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు..

# హైదరాబాద్

## వృత్తికులాల ఐక్యతకు గండ దీపం కవిత్వం ప్రతీక.

- తెలంగాణ ఆస్తిత్వ, సాంస్కృతిక సంపద గండ దీపం
- డా. అంబటి సురేంద్ర రాజు
- గండదీపం కవిత్వం సబ్బండ కులాల గుండె దీపం
- తరతరాల వారసత్వ జీవన తాత్వికత గండ దీపం కవిత్వం - గండ దీపం ఆవిష్కరణ సభలో ప్రముఖ కవి , పాత్రికేయులు రమేష్ హజారి ఆప్తవాక్యం



**హైదరాబాద్, మే 26 (వార్తప్రభ )**పల్లె చుట్టూ అల్లుకున్న మానవ శ్రమ జీవన సౌందర్యాత్మక వృత్తి కళలు, ప్రకృతి వస్తు ప్రపంచ నేపథ్యాన్ని అల్లుకొని రాసిన గండదీపం పుస్తకావిష్కరణ ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం మెయిన్ హాల్లో జరిగింది. ఈ పుస్తకాన్ని అంబటి సురేంద్ర రాజు ఆవిష్కరించారు. కవి జర్నలిస్టు రమేశ్ హజారి ప్రారంభోపన్యాసం చేశారు. తొలికాపిని ప్రముఖ సైంటిస్ట్ రాపాక సుభాష్ చంద్రబోస్ అందుకున్నారు. ఈ సందర్భంగా..ప్రఖ్యాత విమర్శకులు, కవి, రచయిత గండ దీపం పుస్తక ఆవిష్కర్త, డా. అంబటి సురేంద్ర రాజు మాట్లాడుతూ.. సమాజానికి నాగరికత నేర్పింది విశ్వకర్మలేనని, వారి జీవిత అనుభవాలను కవి కవిత్వంగా రాసారని పేర్కొన్నారు. తెలుగు సాహిత్యంలో ఆధునికంగా వినిపిస్తున్న గొప్ప కవిత్వం సరసన పుష్పగిరి కవిత్వం నిలుస్తుందని, అబ్బురపరిచే పద చిత్రాలతో వినూత్న కవిత్వాన్ని పుష్పగిరి రాస్తున్నాడని సురేంద్రరాజు తెలిపాడు. తెలంగాణ ఆస్తిత్వాన్ని సాంస్కృతిక సంపదను సామాజిక తాత్వికతను గండ దీపం' లో కవి పలికించాడని అన్నారు. ప్రస్తుత సామాజిక రాజకీయ వర్తమాన సందర్భంలో పుష్పగిరి కవిత్వానిది కీలక పాత్ర అని అన్నారు. వృత్తికులాల ఐక్యతకు ఈ కవిత్వం ప్రతీకగా నిలుస్తోందని, ప్రతి లైబ్రరీ లో, ప్రతి ఒక్కరి చేతిలో ఈ పుస్తకం ఉండాలని ఈ కవిత్వం పై విస్తృ తంగా చర్చ జరగాలని అసుర అన్నారు. కవి రచయిత, పాత్రికేయులు రమేష్ హజారి ఈ సందర్భంగా ఆప్తవాక్యం పలుకుతూ... సామాజిక పద చిత్రాలతో పుష్పగిరి గండ దీపాన్ని వెలిగించాడని, తన కవిత్వం సబ్బండ కులాల గుండె దీపమని అన్నారు. తెలంగాణ ప్రతి పల్లె కుల బంధాలు, రక్తసంబంధాల కంటే మానవ జీవన ఉత్పత్తి సంబంధాలకు నిలయమని రమేష్ హజారీ పేర్కొన్నారు. గండ దీపం కవిత్వం పల్లె, ప్రజల చుట్టూ అల్లుకున్న కవిత్వమని, ఉత్పత్తి లో భాగస్వామ్య మైన ప్రజల జీవన విధానం సంస్కృతి కవిత్వంగా వెలువడిందని అన్నారు. తరతరాల వారసత్వంగా వస్తున్న జీవన తాత్వికత ఈ కవిత్వంలో ఇమిడి ఉందన్నారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ మలి దశ ఉద్యమ పోరాటంలో సబ్బండ కులాలు సకలజనులు చైతన్యమై పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారని, పదేండ్ల అనతికాలంలో సబ్బండ వృత్తి కులాల జీవితాల్లో గుణాత్మక ప్రగతి సాధించుకున్నామని, అదే స్ఫూర్తి నీ కొనసాగిస్తూ భవిష్యత్ తరాలకోసం పాటు పడాలని రమేష్ హజారీ తెలిపారు. అనంతరం రచయిత విశ్వనాథుల పుష్పగిరి మాట్లాడుతూ... గండదీపం కవిత్వం నిండా ఊరు, అమ్మ, ప్రకృతి, కుల వృత్తుల సౌందర్యం, పల్లె జనాల ఆత్మీయత ఉన్నాయని, ఎదుగుతున్న క్రమంలో పల్లె చిద్రమైన దుఃఖమే తన గండదీపం.. కవిత్వమని అన్నారు. ఈ కవిత్వానికి ముందు మాట రాసిన ప్రముఖ కవి వాగ్గేయకారులు గోరేటి వెంకన్న కు, ఆప్తవాక్యంగా కవిత్వాన్ని సమీక్షించి దానికో సైద్ధాంతికత దృక్పథాన్ని అద్దిన రమేష్ హజారి, పుస్తక అంకితాన్ని స్వీకరించి ఆవిష్కరణ చేసిన డా. అంబటి సురేంద్ర రాజుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తల్లి రూపశిల్పి బివిఆర్ చారి, ఏ సి పి కిరణ్ కుమార్, డా. హరికాంత్, అనుముల ప్రభాకరాచారి, డా. నరసింహ్ చారి, రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పేరిట ప్రజలను భయాందోళనకు గురిచేయకండి



**కోరుట్ల, మే 26 (వార్తప్రభ ):**ప్రపంచ వ్యాప్తంగా కరోనా పేరిట జరిగిన విద్వాంసం మర్వక ముందే మళ్లీ మనల్ని భయాందోళనకు గురిచేసే గందరగోళం పునరావృతం అవుతుందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని ఆయన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ కేవలం భయాందోళన వల్లే చాలా మంది గతంలో మృతి చెందారని ఇకపై అలాంటి సమస్యలు రాకూడదని దానికి దేశ పౌరులుగా మనందరి బాధ్యతగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న పుకార్లు నిజమైన వాటిని పదేపదే పెట్టడం వల్ల తీవ్ర ప్రాణనష్టం జరుగుతుందని అది గతంలో మనందరం సవి చూశామని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు, వైద్యులు వారి సిబ్బంది, పోలీసులు, రెవెన్యూశాఖ మరియు పాత్రికేయులు ప్రజలను అప్రమత్తం చేయడంలో వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారని భవిష్యత్తులో కూడా వారి సేవలు వుంటాయని అలాంటి అప్పుడు సోషల్ మీడియాలలో వ్యాపార దృక్పథంతో ప్రజలను భయాందోళనకు గురిచేసి లబ్ది పొందాలని చూడడం కొందరు మానుకోవాలని పేట భాస్కర్ సూచించారు.

# ఎడిటోరియల్

## జగన్ మీద విజయసాయి వ్యూహాత్మక మౌనం !


విజయసాయిరెడ్డి టీడీపీకి చెందిన కీలక నేత చంద్రబాబుకు ఆత్మగా భావించబడే టీడీ జనార్ధన్ ని కలిసారు అంటూ ఒక రోజంతా సోషల్ మీడియాను వైసీపీ హోరెత్తించింది. వీడియో ఇదేనని కూడా బయటపెట్టింది ఇది నిజంగా చూస్తే అతి పెద్ద సంచలనమే అయింది.విజయసాయిరెడ్డి ఏమిటి టీడీపీకి చెందిన అతి ముఖ్యుడితో భేటీ కావడమేంటి అన్న చర్చ సర్వత్రా సాగింది. మరో వైపు చూస్తే ఇది జరిగి ఒక రోజు దాటినా విజయసాయిరెడ్డి నుంచి ఎలాంటి రియాక్షన్ అయితే లేదు అని అంటున్నారు. సాధారణంగా ట్వీట్లకు పెట్టింది పేరు విజయసాయిరెడ్డి. ఆయన ట్విట్టర్ హ్యాండిల్ ప్రత్యర్ధుల విషయంలో ఎక్కడా స్పేర్ చేయదు.తనను ఎవరైనా ఏమైనా అంటే ఆయన వెంటనే రియాక్ట్ అవుతారు. అటువంటిది ఇంత పెద్ద రచ్చ జరుగుతున్నా విజయసాయిరెడ్డి ట్విట్టర్ హ్యాండిల్ మౌనం దాల్చడం మీదనే అంతటా చర్చ సాగుతోంది. అదే సమయంలో ఆయన ట్వీట్లు వేయకుండా ఉన్నారా అంటే లేదు, ఆయన ఒక ట్వీట్ వేశారు. అయితే ఆ ట్వీట్ కరోనాకు సంబంధించినది. అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన ట్వీట్ వేశారు.తన మీద ఇంతలా రచ్చ జరుగుతూంటే ఆయన అసలు ఏమీ పట్టనట్లుగా కరోనా గురించి ట్వీట్ చేయడమేంటి అన్న చర్చ సాగుతోంది. విజయసాయిరెడ్డి ఇంత లైట్ గా ఈ ఇష్యూని తీసుకున్నారా అన్నది కూడా ఎవరికీ అంతుబట్టడంలేదు నిజానికి విజయసాయిరెడ్డి స్వభావం అది కాదని ఆయన రాజకీయ జీవితం చూసిన వారికి అర్ధమవుతుంది అని అంటున్నారు.ఇక ఈ మధ్యనే జగన్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి విజయసాయిరెడ్డి మీద తీవ్ర వ్యాఖ్యలే చేశారు. విజయసాయిరెడ్డి బాబుకు అమ్ముడు పోయారు అని తన మూడున్నరేళ్ళ పదవిని సైతం ఆయన తాకట్టు పెట్టేశారు అని కూడా తీవ్రంగానే విమర్శించారు. విజయసాయిరెడ్డి ప్రత్యర్ధుల వైపు వెళ్ళి వైసీపీ మీద చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం విలువ ఉండదని కూడా చెప్పుకొచ్చారు.దీనికి కూడా విజయసాయిరెడ్డి అసలు కౌంటర్ ఇవ్వలేదు. ఇది జరిగి కూడా రోజులు గడిచాయి. మరి విజయసాయిరెడ్డి మౌనంగా ఎందుకు ఉంటున్నారు అన్నదే చర్చగా ఉంది. విజయసాయిరెడ్డి స్వభావం చూస్తే ఇలాంటి వాటి మీద చాలా వేగంగా రెస్పాండ్ అవుతారు అనే అంటారు. అలాంటిది ఆయన గమ్మున ఎందుకు ఉన్నారు అన్నదే చర్చగా ఉంది.ఆయన నిజంగా బాబు శిబిరం వైపు ఉన్నారా. ఆయనకు అతి ముఖ్యుడైనా టీడీ జనార్ధన్ ని కలిశారా. ఆ విషయాలు బయటకు రావడంతోనే ఆయన సైలెంట్ అయ్యారా అన్నది కూడా చర్చగా ఉంది. అయితే విజయసాయిరెడ్డి మౌనం వెనక ఒక వ్యూహం ఉందని అంటున్నారు. ఆయన ఇపుడే రియాక్ట్ కాదలచుకోలేదని అంటున్నారు ఆయన సరైన సమయంలోనే రియాక్ట్ అవుతారు అని అంటున్నారు.ఆయన బీజేపీలో చేరడానికి చూస్తున్నారు అని అంటున్నారు. ఆ విధంగా ఆయన రాజకీయంగా రీ ఎంట్రీ ఒక గ్రాండియర్ గా ఇచ్చిన తరువాత వైసీపీని పూర్తిగా ప్రత్యర్ధిగా చేసుకుంటారని అంటున్నారు. వైసీపీలో ఆనుపానులు అన్నీ తెలిసిన విజయసాయిరెడ్డి గమ్మున ఉండే అవకాశాలే లేవు అని అంటున్నారు. ఆయన వల్ల వైసీపీకే ఇబ్బంది కానీ ఆయనకు పెద్దగా పోయేది ఏదీ లేదని అంటున్నారు.మరో వైపు చూస్తే విజయసాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకున్నాను అని చెప్పిన తరువాత ఆయన ఎవరితో భేటీ అయితే తప్పేంటి అని సోషల్ మీడియాలో కొందరు అంటున్నారు. అంతే కాదు ఆయన వైసీపీ నుంచి బయటకు వచ్చేశాక ఏ పార్టీతో ఉంటే ఏమిటి అని అంటున్నారు.నిజంగా ఆయన కూటమిలో చేరాలనుకుంటే చేరి వైసీపీకి ఎదురునిలిచి రాజకీయం చేస్తే దానిని తట్టుకునే వ్యూహాలను వైసీపీ రూపొందించుకోవాలి తప్పించి ఆయన ఎక్కడ ఎవరితో ఉన్నారో ఆ వీడియోలను బయటపెడితే లాభమేంటి అన్న వారూ ఉన్నారు. మొత్తం మీద విజయసాయిరెడ్డి మౌనం వెనక ఏముందో తెలియక వైసీపీ వర్గాలు ఆ వైపే చూస్తున్నాయని అంటున్నారు. మరి విజయసాయిరెడ్డి తరువాత స్టెప్ ఏంటి అన్నదే చర్చగా ఉంది మరి. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## కొత్త చట్టం చేయాలి



**సీతంపేట (మన్యం జిల్లా) మే 26 (వార్తప్రభ ):** జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త చట్టం చేయాలని ఆదివాసి జేఏసి ఆధ్వ ర్యంలో సోమవారం సీతంపేట సంత మార్కెట్ నుండి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టి నినాదాలు చేపట్టారు. అనంతరం ఐటిడిఏ వద్ద బయటంచి ఏజెన్సీలో స్పెషల్ డిఎస్సి ప్రకటించాలి. ఐటీడీఏలో ఖాళీగా ఉన్న పోస్టులు గిరిజనులచే భర్తీ చేయాలి. తదితర అంశాల నినాదాలు చేశారు అనంతరం కలెక్టర్ శ్యాం ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఓ యశ్వంత్ కుమార్, గిరిజన జేఏసీ నాయకులు శ్రీనివాసరావు, అప్పారావు, ఉమామహేశ్వరరావు, రామ్మోహన్ రావు, వెంకనాయుడు, తిరుపతిరావు, సాంబయ్య, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ప్రబోధం



రాతిలాంటి మనసులు
కోతి వంటి చేష్టలు
పాతిపెట్టుము మొదట
ఖ్యాతి నొందు బ్రతుకులు
నీతిలేని మనుషులు
కాంతి లేని రాత్రులు
ఛాతీపై చెయ్యేసి
భీతి లేక జీవించు
నోటు కన్న బ్రతుకులో
విలువ ఉంది మాటలో
చోటివ్వు విలువలకు
విద్య పంచు గురువులకు
దేవునితో ఆటలు
నిప్పుతో చెలగాటం
పనికిరాని దానికై
ఎందుకు ఆరాటం

**గద్వాలసోమన్న,**
సెల్:9866414580

# మహాత్ముని ఆశయాల కీర్తి శిఖరం గాంధీ కొండపై యోగాంధ్ర

- జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ పశ్చిమమే 26 : (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆరోగ్యవంతమైన శరీరం, ఆరోగ్యవంతమైన మనస్సు కలిగి ఉండాలని చెబుతూ.. దేహాన్ని దేవాలయంగా భావించి జీవితాంతం ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిచ్చిన మహాత్ముని ఆశయాల కీర్తి శిఖరమైన గాంధీ కొండపై యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించినందుకు చాలా ఆనందంగా ఉందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా సోమవారం విజయవాడలోని గాంధీ హిల్‌పై గాంధీ హిల్ ఫౌండేషన్, జిల్లా యంత్రాంగం, ఏపీ టూరిజం డిపార్టుమెంటు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా ప్రజలకు యోగాతో కలిగే ప్రయోజనాలను వివరించి జీవితాంతం ఆచరించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా తొలుత గాంధీ హిల్‌పై నిర్వహించడం జరిగిందన్నారు. ఇదేవిధంగా భవానీ ద్వీపం, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, కొండపల్లి ఖిల్లా తదితర ప్రాంతాల్లోనూ యోగా కార్యక్ర మాలు నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. యోగాచరణను నిత్యజీవితంలో భాగం చేసుకొని ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకుంటూ ఆరోగ్య భారత్ సాకారానికి కృషిచేయడం ద్వారా మహాత్మునికి నిజమైన నివాళులు అర్పిద్దామ న్నారు .కార్యక్రమంలో భాగంగా గాంధీజీ తాత్వికత, యోగా, సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పే ప్రత్యేక ప్లానిటోరియం షో ప్రదర్శించారు. కార్యక్రమంలో గాంధీ హిల్ ఫౌండేషన్ ఛైర్మన్ డా. గాంధీ పీసీ కాజా, కార్యదర్శి వై.రామ చంద్రరావు, సభ్యులు శివశంకర్ కస్తూరి, రావి శారద పాల్గొనగా బీహార్ యోగా విశ్వవిద్యాలయ స్వామి భక్తి చైతన్య, ఏపీ టూరిజం ప్రతినిధులు శిల్ప, ప్రసన్నలక్ష్మి, కృష్ణచైతన్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీఎంహెచ్ స్కూల్ 1983- 84 టెన్త్ బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక

**విజయవాడ పశ్చిమ, మే 26 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక చిట్టి నగర్ లోని టేనర్ మెమోరియల్ హై స్కూల్ 1983బి 84 సంవత్సరం టెన్త్ క్లాస్ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం కలరా హాస్పిటల్ వద్దనున్న ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనాడు స్కూల్లో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు కలుసుకొని తమ హైస్కూలు చదువుల ముచ్చట్లను ముచ్చటించుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని కుటుంబ సభ్యుల వివరాలను పంచుకున్నారు. ఇకపై ఏర్పాటుచేసే గెట్ టుగెదర్ కార్యక్రమాల్లో కలుసుకొని తమ స్నేహాన్ని కలకాలం కొనసాగించాలని తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ మిత్రుల్లో ఒకరైన చిన్ని కృష్ణ తన గానామృతంతో స్నేహం మీద పలు పాటలను పాడి తన చిన్ననాటి స్నేహితులను అలరించారు. అనంతరం అంతా కలిసి గ్రూప్ ఫోటో దిగి కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి నిర్వహించిన మిత్ర బృందం శంకర్, చిన్ని కృష్ణ, సురేష్ బాబు, విజయ తదితరులకు స్నేహితులంతా అభినందనలు తెలియజేశారు.



# వద్దు తాత తప్పు

- చింత చచ్చినా పులుపు చావని వైనం
- మైనర్ బాలికను లైంగికంగా వేధించిన వృద్ధుడు



**మచిలీపట్నం మే 26 (వార్తప్రభ )**మచిలీపట్నం నగరం ఇనుకుదురుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ సంఘటన స్థానికంగా సంచలన సృష్టించింది. చిన్నతనం నుండి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయ వృత్తిలో పదవి విరమణ పొందిన ఒక కీచక వృద్ధుడు చేసిన పనికి అందరిని నివ్వరపోయేలా చేసింది. చింత చచ్చిన ఇంకా పులుపు చావలేదు అనే నానుడి 85 సంవత్సరాల గల ఈ వృద్ధుడు కు సరిగ్గా సరిపోలుతుంది. సేకరించిన సమాచారం మేరకు మచిలీపట్నం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా గతంలో విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందాడు వృద్ధుడు. అనంతరం నగరంలో క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ పేరుపై ఒక ఫైనాన్షియల్ సంస్థను కు చైర్మన్ గా వ్యవహరించాడు. ప్రజల వద్ద నుండి ముక్కు పిండి వసూల్ చేస్తూ ఫైనాన్స్ సంస్థ పేరుతో ఆర్థిక దోపిడీ కు పాల్పడ్డారని విమర్శలు కూడా లేకపోలేదు. ఇదంతా ఒక ఎత్తు కాగా నగరంలో బతుకు తెరువు కోసం ఒక వ్యక్తి చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తూ జవ్వారు పేటలో నివాసముంటున్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు. చిన్న వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తితో ఆ వృద్ధునకు పరిచయం ఏర్పడింది ఇంకేముంది ఇంటికి వస్తూ, వెళ్తూ ఉంటున్నాడు. ఒకరోజు వృద్ధుడు చిన్న వ్యాపారస్తుడు ఇంటికి వెళ్ళాడు. చిన్న వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారి పెద్ద కుమార్తె నాన్న, అమ్మ బయటికి వెళ్లారని ఆ వృద్ధునితో చెప్పింది. వక్రబుద్ధి గల వృద్ధుడు అమ్మ, నాన్న వచ్చేదాకా కూర్చుంటానని నమ్మ బలికించి ఇంటిలో తిష్ట వేశాడు. మైనర్ బాలికకు ఆ మాట ఈ మాట చెప్తూ దగ్గరికి రమ్మని పిలిచాడు. తాత వయస్సు 85 సంవత్సరాలు ఉండటంతో దగ్గరకు వెళ్ళింది మైనర్ బాలిక. ఇంకేముంది కామంతో కళ్ళు మూసుకుపోయినా వృద్ధుడు మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. తల్లిదండ్రులు ఇంటికి వచ్చిన వెంటనే వృద్ధుడు అసభ్యంగా ప్రవర్తించాడని మైనర్ బాలిక చెబుతూ కన్నీటి పర్యంతం అయింది. కోపంతో రగిలిపోయిన తల్లిదండ్రులు తన పాపకు జరిగిన అన్యాయం ఇంకెవరికి జరగకూడదు అని ధైర్యం చేసి సదరు విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలిక తో వృద్ధుడు అసభ్యకరంగా ప్రవర్తించాడని ఇనుకుదురుపేట పోలీస్స్టేషన్ లో ఫిర్యాదు పై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే ఉపాధ్యాయుడిగా పదవి విరమణ పొందిన ఆ వృద్ధుడి జీవితం ఆద్యాంతం విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో క్రెడిట్ సొసైటీ చైర్మన్ గా వ్యవహరించినప్పుడు మహిళా ఉద్యోగి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపణలు కూడా ఉన్నాయి.వయస్సు రీత్యా వృద్ధుడు కావడంతో పోలీసులు ఇతనిపై ఫోక్సో కేసు నమోదు చేసినప్పటికీ కేసు తీవ్రతను తగ్గించినట్లు తెలుస్తోంది. ఈ ఫోక్సో కేసు తీవ్రతను తగ్గించడానికి కొంత నగదు చేతులు మారినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కేసు విషయంలో బాధితుడు, ఫిర్యాది కి మధ్య సయోధ్య కుదిరింది అని చేస్తున్న ఆరోపణలలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు గాని ఆ లోగుట్టు పెరుమాళ్ళకెరుక.

## ఎంఆర్ వ్యాక్సినేషన్ శిబిరం ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, మే 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీజిల్స్ రూబెల్లా (ఎంఆర్) ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శరత్ కుమార్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఇందుమతి సోమవారం ప్రారంభించారు. తొమ్మిది నెలల వయసు నుంచి ఐదేళ్ల లోపు వయసు కలిగి షెడ్యూల్ ప్రకారం ఇంతకుముందు వ్యాక్సిన్ వేయించుకోని వారి కోసం ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లల్లో ఎమ్మార్ వ్యాక్సిన్ అందకుండా ఏ ఒక్కరూ ఉండకూడదన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్వీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలు



**ఇబ్రహీంపట్నం, మే 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** విద్యుదాఘాతంతో ఓ యువకుడికి తీవ్రంగా గాయప డ్డాడు. ఈ సంఘటన కొండ పల్లి పట్టణంలోని ముస్తఫా నగర్ లో సోమవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం ముస్తఫా నగర్ లో నివసిస్తున్న ఇలైతుల్లా (35) ఇంటివద్ద పని చేస్తుండగా 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. వీపుపై కాలి తీవ్ర గాయాలవడంతో చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. ముస్తఫా నగర్ లో గృహాలకు సమీపంలో 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదభరితంగా మారాయని, వాటిని తొలగించమని విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ తీగలను సరి చేయాలని కోరుతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జగ్గయ్యపేట మే 26 (వార్తప్రభ )**1999 - 2000 సం" లో పదో తరగతి చదివినటువంటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిన్న మే 25 ఆదివారం జగ్గయ్యపేటలోని బాయ్స్ హై స్కూల్ నందు "సిల్వర్ జూబ్లీ" ఫంక్షన్ ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు. గతంలో చదువుకున్న రోజులను, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను, గుర్తుచేసుకొని అలనాటి పూర్వ విద్యార్థులు ఆటపాటలతో ఎంతగానో ఆ మధురానుభూతులు నెమరు వేసుకుంటూ ఒక్కసారి ఆ చిన్ననాటి జ్ఞాపకాలు అన్నిటిని గుర్తుచేసుకొన్నారు. వచ్చినటువంటి మిత్రులందరు వారి వారి చిన్ననాటి పాత జ్ఞాపకాలను మరొకసారి చదువులమ్మ ఒడిలో ఆత్మీయకలయికతో నూతన ఉత్సాహంతో. కమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. సహకరించినటువంటి చిన్ననాటి మిత్రులకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు.

## దివంగత తమ్మా మానస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,ఎన్డీఏ కూటమి నేతలు





**విజయవాడ పశ్చిమ మే 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన తమ్మా కృష్ణ,లలిత దంపతుల కుమారుడు, తమ్మా మానస్ (8) ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మరణించాడు.విషయం తెలుసుకున్న పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి సోమవారం పరామర్శించారు. మానస్ కు నివాళులర్పించారు. ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. కరెంట్ షాక్ గురైన బాలుడు మానస్ మృతిచెందడం పట్ల ప్రత్తిపాటి శ్రీధర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.50 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొప్పుల గంగాధర్, జనసేన అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు విశ్వేశ్వరరావు, కూటమి నేతలు పోతిన భేసు కంటేశ్వరుడు, దాడిఅప్పారావు,,యాట్ల ప్రసాద్, మంగళపురి మహేష్, నాగోతి రామారావు, కోడి కొండా సుజనా మిత్రా కో ఆర్డినేటర్లు ముక్కా భవాని, కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్, జ్యోత్స్న ప్రియ తదితరులు పరామర్శించారు.

## సుజనా చౌదరిని పరామర్శించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



**విజయవాడ పశ్చిమ మే 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పరామర్శించారు.ఇటీవల లండన్ పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసానికి పెమ్మసాని వెళ్ళి సుజనా ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజాక్షేమాన్ని కాంక్షించే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని ప్రజా సేవకు పునరంకితం కావాలని పెమ్మసాని ఆకాంక్షించారు.

## ఇందుప్రియ గౌడ్ కి నగదు బహుమతి అందజేత



**చేజర్ల మే 26 (వార్తాప్రభ)** మండలంలోని తూర్పు కంభంపాడు గ్రామానికి చెందిన గౌడు పరుచూరి శ్రీరాములు కూతురు పరుచూరు ఇందుప్రియ 2024-25 సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్షల ఫలితాలలో 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి చదువులో మేమేమి తక్కువ కాదని నిరూపించింది.నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆ ఆమే మంచి ఫలితాలు సాధించడంతో నెల్లూరు జిల్లా జై గౌడ అధ్యక్షులు మన్నెం సుబ్రహ్మణ్యం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉదయగిరి నరసింహులు గౌడ్ ఇందుప్రియను అభినందించి పదివేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. అలాగే భవిష్యత్తులో ఆ విద్యార్థిని ఉన్నత చదువులు చదివేందుకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నా బత్తిన కృష్ణ ఉప్పల కిషోర్ ఆవుల గోపి కృష్ణ పాల్గొన్నారు.

# కలంకారి, చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

- కలంకారి వస్త్రాలలో జాయింట్ కలెక్టర్ ,ఆర్డీవో
- సహజ సిద్ధమైన వస్త్రాల కు ప్రాధాన్యత



**మచిలీపట్నం మే 26 (వార్తప్రభ )**కృష్ణాజిల్లా మచిలీపట్నం, పెడన ప్రాంతాలు బ్రిటిష్ కాలం నుండి కలంకారీ పరిశ్రమకు, చేనేతకు పుట్టినిల్లుగా పేరుగాంచాయి. అగ్గి పెట్టి లో పట్టే చీరలు నేతనెయ్యడం లో ప్రపంచవ్యాప్తంగా మచిలీపట్నం, పెడన ప్రాంతాలు ప్రసిద్ధి పొందాయి. మచిలీపట్నం, పెడనకు చెందిన పట్టుపీతాంబరాలు, తేలిక పాటి వస్త్రాలు, పారదర్శక వస్త్రాలను రోమన్ లు బాగా ఇష్టపడేవారు. ప్రపంచవ్యాప్తంగా వీటికి మంచి గిరాకీ ఉండేది. అప్పట్లో ఈ వస్త్రాల కోసమే బ్రిటిష్, నెదర్లాండ్స్, ఫ్రెంచ్ ,పోర్చుగీసు దేశాలు పోటీపడ్డాయి. ఆధునిక భారతదేశం లో పరిశ్రమలు అభివృద్ధి చెందిన అనంతరం పవర్ హ్యాండ్లూమ్స్ యంత్రాలు రావటంతో కలంకారి, చేనేత పరిశ్రమలు పట్టు కోల్పోయాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వాలు కలంకారి, చేనేత వస్త్ర పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ ప్రోత్సాహాలు అందిస్తున్నాయి కానీ క్షేత్రస్థాయిలో అవి అందడం లేదు. ప్రభుత్వాలు ప్రోత్సాహాలు అందించకపోవడంతో ప్రజలు కలంకారి చేనేత, పరిశ్రమలపై ఎక్కువ మక్కువ చూపడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలంకారి చేనేత వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు ఉన్న వాటిపై శ్రద్ధ చూపడం లేదని తెలుస్తోంది.సహజ సిద్ధమైన రంగులతో తయారవుతున్న కలంకారి, చేనేత వస్త్రాలకు మంచి గిరాకీ ఉంది. వీటిని ధరించడం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వస్త్రాలు శరీరానికి హాయిని ఇస్తాయి. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ,ఆర్డిఓ స్వాతిలు వీటి ప్రాముఖ్యతను గుర్తించారు కనుక వీటిని ధరించడానికి అత్యంత ప్రాధాన్యతను చూపుతున్నారు. అలానే చిన్న తరహా పరిశ్రమలను, చేనేత చీరలను ప్రోత్సహించడానికి కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఆర్డిఓ స్వాతి కలంకారి వస్త్రాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉన్నత ఉద్యోగం చేస్తున్న అధికారులు స్థానిక కలంకారి, చేనేత పరిశ్రమలకు ప్రోత్సాహంగా కలంకారి వస్త్రాలను కొనుగోలు చేస్తున్నారు. ఇద్దరు ఉన్నతాధికారులు స్థానికులు కాకపోయినప్పటికీ స్థానికంగా వాటి ప్రాముఖ్యతను తెలుసుకొని కలంకారి వస్త్రాలను ధరించి సాటి మహిళలకు, స్థానికులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కలంకారి వస్త్రాలను ధరించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు లేనప్పటికీని జాయింట్ కలెక్టర్, ఆర్డీవో కలంకారి వస్త్రాలను ధరించటం కలంకారి, చేనేత కార్మికుల పడిన కష్టానికి ఇచ్చిన గౌరవం అని తెలుస్తోంది. ఉన్నతాధికారులు కలంకారి వస్త్రాలు ధరించడం పలువురు కలంకారి, చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఆర్డిఓ స్వాతిలను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ఇతర మహిళా అధికారులు వారంలో ఒక్కరోజైనా కలంకారి,చేనేత వస్త్రాలు ధరిస్తే స్థానికంగా చిన్న తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. కృష్ణాజిల్లా కు మంచి ఆదరణ లభించడమే కాకుండా వీటిపై ఆధారపడిన కార్మికులు ఆర్థికంగా బలపడతారు. కలంకారి, చేనేత వస్త్రాలను ఇతర మహిళ అధికారులు కూడా ధరించాలని కలంకారీ,చేనేత కార్మికులు కోరుతున్నారు. అలానే కలంకారి వస్త్రాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి స్థానిక వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరుతున్నారు. ఈ తరహా నిర్ణయం చిన్న తరహా పరిశ్రమలపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు పూర్తి స్థాయిలో జీవనోపాధిని పొందటానికి అవకాశం ఉంటుంది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి సాదర వీడ్కోలు..



**శాంతిపురం,మే 26 (వార్తప్రభ )** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల చిత్తూరు జిల్లా కుప్పం నియోజక వర్గం,శాంతిపురం మండలం కడపల్లి శివపురం వద్ద నూతనంగా నిర్మించిన సొంతింటి గృహప్రవేశ కార్యక్రమం ను విజయ వంతంగా ముగించుకొని.. సోమవారం ఉ.10.50 గం.లకు సొంతింటి నుండి బయలు దేరిన రాష్ట్ర ముఖ్యమంత్రి... ముఖ్యమంత్రి ని కలిసేందుకు వచ్చిన ప్రజానీకానికి అభివాదం చేస్తూ హెలిపాడ్ కు రోడ్డు మార్గాన బయలుదేరిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వినతులను స్వీకరించిన ముఖ్యమంత్రి వీటిని పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను ఆదేశించారు. అనంతరం గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ ఇందిరా గాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి బెంగళూరు ఎయిర్పోర్టుకు ఉ.11.20 గం.లకు బయలుదేరి వెళ్లారు . ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి ముఖ్య మంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న,ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్,అనంత పురం రేంజ్ డిఐజీ షిమోషి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు,జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్,రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కుప్పం ఆర్ డి ఓ శ్రీనివాస రాజు, నాయకులు డా.సురేష్ బాబు,కార్యకర్తలు సాదర వీడ్కోలు పలికారు.

## శిశువు మృతదేహం తరలింపు వివాదంపై కేజీహెచ్ స్పష్టత

**విశాఖపట్నం, మే 26 (వార్తప్రభ )** విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్) లో ఇటీవల మరణించిన ఒక నాలుగు నెలల చిన్నారి మృతదేహాన్ని తరలించడంలో వివాదంపై స్పష్టతనిచ్చింది. సోషల్ మీడియాలో మరియు వివిధ గ్రూపులలో డ్రైవర్ చిన్నారి మృతదేహాన్ని ఇంటి వద్ద దింపకుండా వదిలేశాడని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, ట్రైబల్ సెల్ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.పి.వి.వి.ఎస్.ఎస్.ఎం సంపత్ ఈ మేరకు ఒక నివేదికను విడుదల చేశారు.నివేదిక ప్రకారం, మాడురేడు గ్రామం, అనంతగిరి మండలం, ఏఎస్సార్ జిల్లాకు చెందిన కొండతాబెలు సైలో అనే నాలుగు నెలల చిన్నారి మే 8, 2025న సాయంత్రం 6:03 గంటలకు కేజీహెచ్‌లోని పీఐసీయూ 4వ యూనిట్‌లో తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులతో చేరింది. సుమారు 15 రోజుల పాటు నిరంతర పర్యవేక్షణ మరియు ప్రయత్నాల తర్వాత, దురదృష్టవశాత్తు మే 23, 2025న ఉదయం 11:15 గంటలకు చిన్నారి మరణించింది.చిన్నారి మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తరలించడానికి ఆసుపత్రి తరపున వాహనం అందిస్తామని కుటుంబ సభ్యులకు తెలియజేయబడింది. అయితే, కుటుంబ సభ్యులు దీనికి నిరాకరించి, తమ స్వంత ఆటోను తీసుకువస్తామని చెప్పారు. అయినప్పటికీ, ఆసుపత్రి వర్గాలు చిన్నారి మృతదేహాన్ని ఆటోలో పంపించడానికి అనుమతించకుండా ట్రైబల్ సెల్ ఐ.టి.డి.ఎ పాడేరు హెర్స్ వ్యాన్‌ను ఏర్పాటు చేశాయి.ఈ వ్యాన్‌లో సైలో చిన్నారి మృతదేహంతో పాటు వలారి గ్రామానికి చెందిన మరో మూడు నెలల చిన్నారి పి. రిషి కుమార్ మృతదేహాన్ని కూడా తరలించారు.కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు, డ్రైవర్ శివ సైలో చిన్నారి మృతదేహాన్ని మే 23, 2025న సాయంత్రం 4:30 గంటలకు కొత్తవలస వద్ద దింపారు. కొత్తవలస వారి గ్రామం నుండి 20 కి.మీ దూరంలో ఉంది. డ్రైవర్ చిన్నారిని గ్రామంలోనే దింపుతానని చెప్పినప్పటికీ, కుటుంబ సభ్యులు తమ సొంత వాహనం ఇప్పటికే ఏర్పాటు చేసుకున్నందున కొత్తవలస వద్ద దింపాలని పట్టుబట్టారు. డ్రైవర్ వారి కోరిక మేరకు వారిని కొత్తవలసలో దింపి, ఆ తర్వాత మరో చిన్నారి మృతదేహాన్ని దింపడానికి వెళ్ళాడు. వారు ఎటువంటి ఫిర్యాదులు లేకుండా సురక్షితంగా చేరుకున్నారని కుటుంబంతో ధృవీకరించబడింది.ఈ సంఘటనపై సోషల్ మీడియాలో ఫిర్యాదులు వెల్లువెత్తిన తర్వాత, ఆసుపత్రి అధికారులు సైలో చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారు డ్రైవర్‌తో తమకు ఎటువంటి సమస్య లేదని, తమ స్వంత అభ్యర్థన మేరకు కొత్తవలసలో దింపమని కోరామని మరియు తాము ఎవరికీ ఫిర్యాదు చేయలేదని స్పష్టం చేశారు. మరో చిన్నారి రిషి కుమార్ సహాయకులు కూడా సైలో చిన్నారి సహాయకులు తమ స్వంత అభ్యర్థనపై వాహనం నుండి దిగిపోయారని ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ నివేదికతో పాటు సంబంధిత ఆడియో రికార్డింగ్‌లు, కేస్ షీట్లు మరియు మరణ ధృవీకరణ పత్రాలు జతచేయబడ్డాయి. ఈ విషయంపై తదుపరి విచారణ లేదా స్పష్టత కోసం అదనపు పత్రాలు లేదా సమాచారం అవసరమైతే అందించడానికి సిద్ధంగా ఉన్నామని డాక్టర్ సంపత్ తెలిపారు.

## వృత్తి నైపుణ్యానికి పరిశోధన కీలకం






**విజయవాడ పశ్చిమ, మే 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిరంతర అధ్యయనం, పరిశోధన ద్వారా భాషోపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను వృద్ధి చేసుకోవచ్చని ప్రముఖ సాహితీవేత్త, 'ఔచిత్యమ్' పత్రిక ప్రధాన సంపాదకులు డాక్టర్ రాంభట్ల పార్వతీశ్వర శర్మ అన్నారు. కె.బి.ఎన్. కళాశాల రీసెర్చ్ సెల్, తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో భాషోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం (ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రాం) జరిగింది. ఈ సందర్భంగా పార్వతీశర్మ శర్మ మాట్లాడుతూ పరిశోధన పత్ర రచనకు విస్తృతంగా అధ్యయనం చేయాలన్నారు. పరిశోధనాంశం ఎంపిక, పరిశోధన విధానాలు, పద్ధతులు, సమాచార సేకరణ, పత్ర రచన తదితర అంశాలు మొదలు పూర్తి పరిశోధన పత్ర రచన చేయటం వరకు ప్రతి అంశాన్ని ఉదాహరణ పూర్వకంగా వివరించారు. అధునాతన సాంకేతిక విధానాలను భాషా పరిశోధనకు, పరిశోధన పత్ర రచనకు అన్వయించే విధానాన్ని వివరించారు. ప్రామాణిక గ్రంథాల ఆధారంగా ఉపయుక్త గ్రంథ సూచి (బిబ్లియోగ్రఫీ) రచన వరకు అనుసరించాల్సిన విధానాలను ఉదాహరణలతో వివరించారు. పరిశోధన నాణ్యతను మెరుగుపరచడంలో చాట్ జిపిటి వంటి అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ ఎలా ఉపయోగపడతాయో స్పష్టంగా వివరించారు. ఈ టూల్స్ వాడకం ద్వారా ఆధార గణన, మూలగ్రంథాల సేకరణ, విశ్లేషణ సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి, హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కె.రామకృష్ణ, పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మూలపాడు కోపరేటివ్ సొసైటీ లో నిధుల గోల్ మాల్....?

- కోటిన్నర పైగా నిధుల పక్కదారి
- ఇటీవల రిటైర్డ్ అయిన పీఏసీ కార్యదర్శి పాత్ర పై అనుమానాలు
- అనుమానాలు రేకెత్తిస్తున్న దస్త్రాల దహనం





**ఇబ్రహీంపట్నం, మే 26 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని మూలపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ (పీఏసీఎస్)లో భారీగా నిధుల గోల్ మాల్ జరిగినట్లు తెలిసింది. ఇందులో పనిచేసి ఈ ఏడాది ఏప్రిల్ లో ఉద్యోగ విరమణ చేసిన కార్యదర్శి పాత్రపై రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈయన రూ.కోట్లలో నిధులు గోల్ మాల్ చేసినట్లు ఆరోపిస్తున్నారు. రెండు నెలల్లోనే ఈ భారీ కుంభకోణం జరిగినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. కో – ఆపరేటివ్ బ్యాంకులో లబ్ధిదారులు తీసుకున్న రుణాలను సొసైటీలో చెల్లిస్తారు. లబ్ధిదారులు చెల్లించిన నగదుకు కార్యదర్శి రశీదులు రాసి ఇచ్చేవాడు. రశీదులు, నగదును కో – ఆపరేటివ్ బ్యాంకులో జమ, ఆన్ లైన్ చేయకుండా పెద్ద మొత్తంలో గోల్ మాల్ చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. సంవత్సరాంతం మార్చిలో ఎక్కువ మంది అధిక మొత్తంలో రుణాలు తిరిగి చెల్లిస్తుంటారని, ఈ నగదును బ్యాంకులో జమ చేయలేదని అంటున్నారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో ఈ భారీ కుంభకోణానికి పాల్పడిన కార్యదర్శి ఏప్రిల్ నెలాఖరులో ఉద్యోగ విరమణ చేసినట్లు చెబుతున్నారు. కో – ఆపరేటివ్ బ్యాంకు నుంచి ఐదు రశీదు పుస్తకాలు తీసుకొచ్చిన కార్యదర్శి నాలుగు పుస్తకాలు అప్పగించి, ఒక పుస్తకం తన వద్దే ఉంచినట్లు తెలిసింది. ఇందులో రెండు, మూడు లేక ఐదు లక్షలు చెల్లించిన రుణాలకు రశీదులు రాసి ఇచ్చినట్లు సమాచారం. ఈ పుస్తకాన్ని బ్యాంకులో అప్పగించకుండా గోల్ మాల్ కు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లాంగ్ టర్మ్ (ఎల్ టీ) రుణాలకు సంబంధించిన నగదునే ఈ కార్యదర్శి నొక్కేశాడని వ్యాఖ్యానిస్తున్నారు. కాగా ప్రస్తుతం జరుగుతున్న ఆడిట్ లో ఈ కుంభకోణం విషయం వెలుగులోకి వచ్చింది. కార్యదర్శి బాధ్యతలు ఇన్ చార్జికి అప్పగించే క్రమంలో నిధులు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన అధికారులు అతన్ని గట్టిగా నిలదీయడంతో కొంత నగదు చెల్లించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా సోమవారం మూలపాడు సొసైటీ ఆవరణలో దస్త్రాలు దహనమవడం కలకలం సృష్టించింది. ఇందులో సొసైటీ రికార్డులను దహనం చేసి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూటికి నూరు శాతం కుంభకోణం జరగడంతో రికార్డులను దహనం చేసి ఉంటారని రైతులు ఆరోపిస్తున్నారు. సొసైటీలో జరిగిన కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మూలపాడు సొసైటీ సిబ్బంది మౌనం వహిస్తున్నారు. నిధులు గోల్ మాల్ విషయాన్ని కేడీసీసీ బ్యాంకు అధికారులు ఏమాత్రం ధ్రువీకరించడం లేదు.

### రికార్డులు తనిఖీ తరువాతే వివరాలు

ప్రస్తుతం ఆడిట్ కొనసాగుతోంది. రికార్డులు తనిఖీ చేస్తున్నాం. తనిఖీ పూర్తయిన తరువాతే నిధులు గోల్ మాల్ జరిగిందా? లేదా? నిర్ధారణ అవుతుంది. అప్పుడే పూర్తి వివరాలు వెల్లడిస్తాం. ప్రస్తుతం నిధుల గోల్ మాల్ జరిగిందని/ జరగలేదని, జరిగితే ఏమేరకు జరిగిందో చెప్పలేం.

**ఇబ్రహీంపట్నం,కేడీసీసీ బ్యాంకు మేనేజర్, ఇబ్రహీంపట్నం**

## యూనస్.. బంగ్లాదేశ్‌ను అమెరికాకు అమ్మేస్తున్నారు .. షేక్ హసీనా



ఢాకా : బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక సారథి ముహమ్మద్ యూనస్‌పై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బంగ్లా అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడాన్ని తీవ్రంగా ఖండించిన ఆమె.. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఉగ్రవాద సంస్థల సాయంతో పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలో బంగ్లాను అమెరికాకు అమ్మేసేందుకు కుట్ర జరుగుతుందని పేర్కొంటూ ఓ ఆడియోను విడుదల చేశారు. “సెయింట్ మార్టిన్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్లకు మా నాన్న (షేక్ ముజిబుర్ రహ్మాన్) అంగీకరించలేదు. అందుకు ఆయన ప్రాణాలను కూడా అర్పించాల్సి వచ్చింది. అధికారంలో ఉండేందుకు దేశాన్ని విక్రయించాలని నేను ఎప్పుడూ భావించలేదు కాబట్టే నా దుస్థితి ఇలా నెలకొంది. దేశంలోని ఒక్క అంగుళం భూభాగాన్ని ఎవ్వరూ వదులుకోరు. కానీ, ఈ రోజు ఏమిటీ దౌర్భాగ్యం. దేశంతో పాటు ప్రపంచం మెచ్చిన వ్యక్తికి.. అధికారాన్ని చేపట్టిన తర్వాత ఏమయ్యింది?” అని ప్రస్తుత సారథి యూనస్‌ను ఉద్దేశిస్తూ షేక్ హసీనా ప్రశ్నించారు. ఉగ్రవాద భావజాలమున్న వారి మద్దతుతో యూనస్ ప్రభుత్వాన్ని చేపట్టారని షేక్ హసీనా ఆరోపించారు. “నా ప్రభుత్వం పోరాటం చేసిన వారితో, అంతర్జాతీయంగా నిషేధానికి గురైన వారితో కలిసి ప్రభుత్వాన్ని చేజిక్కించు కున్నారు. ఒక్క ఉగ్రదాడి జరిగితేనే మేం కఠిన చర్యలు తీసు కున్నాం. ఎంతో మందిని అరెస్టు చేశాం. కానీ, ఇప్పుడు జైళ్లన్నీ ఖాళీగా ఉన్నాయి. అందర్నీ విడిచిపెడుతున్నారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం మిలిటెంట్ల రాజ్యం నడుస్తోంది” అని మాజీ ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు.

## వెండి శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి లక్ష మల్లెల పూజ



**జగ్గయ్యపేట, మే 26 (వార్తప్రభ)**వైశాఖమాస సందర్భంగా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయంలో అగ్రహారం వాస్తవ్యులు ఎర్ర పోతూ రాఘవరావు కుమారుడు పవన్ కుమార్ దంపతులచే లక్ష మల్లెల పూజ మరియు వైశాఖ పూజా ఆదివారం రాత్రి నిర్వహించడం జరిగింది.

## రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



**జగ్గయ్యపేటమే 26(వార్తప్రభ)** పట్టణంలో గల ప్రాంతీయ పశు వైద్యశాల నందు పశువుల దాన 50 శాతం సబ్సిడీ పై నియోజకవర్గంలో 500 మంది రైతులకు 50 కేజీల బ్యాగ్ చొప్పున 500 మంది రైతులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ. రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. రాబోయే కాలంలో ఈ అవకాశాన్ని పసుపోషకులు ఉపయోగించుకొని అత్యధిక పాల దిగుబడి పొందాలని సూచించారు.రైతులకు ఏ కష్టం వచ్చినా మీ వెన్నంటే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ భవానీ ప్రసాద్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ శ్రీను నాయక్, డాక్టర్ మురళీకృష్ణ, రావూరి శ్రీను, మరియు పసుపోషకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనం షాపులను తనిఖీ చేసిన ఏ డి ఏ భవాని



**జగ్గయ్యపేట మే 26 (వార్తప్రభ)**పట్టణం లోని విత్తనం షాపులను జగ్గయ్యపేట ఏ డి ఏ భవాని తనిఖీ చేయడం జరిగింది. విత్తన షాపు లైసెన్స్, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు,పీసీలు ఇన్వాయిసులు, తనిఖీ చేయడం జరిగింది. పత్తి విత్తనాల ధర ఎంఆర్పి 901 రూపాయలుగా నిర్ణయించబడింది కావున విత్తనాలు ఎంఆర్పి కి అమ్మ వలసిందిగా సూచించారు. రైతులు విత్తనాలు తీసుకునేటప్పుడు బిల్స్ జాగ్రత్తగా భద్రపరచుకోవాల్సిందిగా తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా విత్తనాలు లూసుగా తెల్ల గుడ్డ సంచుల్లో అమ్మినట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయ శాఖ వారికి సమాచారం అందించవలసిందిగా తెలియజేశారు. జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ లోని ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ లో రైతులకు ఉచితంగా విత్తన పరీక్షలు చేయబడును కావున రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఏడిఏ భవాని మరియు ఏవో వరలక్ష్మి పాల్గొన్నారు.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

**రాజన్న సిరిసిల్ల ,మే 26 (వార్తప్రభ)** చందుర్తి మండలంలోని రైతుల నుంచి పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని డీఆర్డీఓ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. చందుర్తిలో కొందరు వ్యక్తులు కావాలనే ధర్నా చేశారని పేర్కొన్నారు. చందుర్తి మండలంలో సరస్వతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో 14- 04- 2025 వ తేదీన ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని గుర్తు చేశారు. కేంద్రంలో ప్రతిరోజు నాలుగు కాంటాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నామని వివరించారు. ఇప్పటివరకు 283 మంది రైతుల నుంచి 31,150 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. దీనిలో 29, 349 క్వింటాళ్లు రైస్ మిల్లులకు తరలించామని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రం పరిధిలో దాదాపు 20 మంది రైతుల ధాన్యం ఇంకా సేకరించాల్సి ఉందని తెలిపారు. మరో రెండు రోజుల్లో దాన్యం సేకరణ పూర్తి చేసి రైస్ మిల్లుకు తరలించి కేంద్రాన్ని మూసివేయనున్నామని అక్కడి ఐకేపీ చందుర్తి మండల బాధ్యులు పీ మమత, ఎం మంజుల, ఎం వినోద తెలిపారని వివరించారు.కానీ చందుర్తి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు పూర్తయిన చోట మొలకెత్తిన కొంత ధాన్యం, కొందరు రైతులను తీసుకెళ్లి చందుర్తి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా చేశారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు ఇలాగే చేశారని గుర్తు చేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. ప్రకారంగా సీరియల్ ప్రకారంగానే రైతుల నుంచి ధాన్యం సేకరిస్తున్నామని తెలిపారు.

# దొంగల్లా దొడ్డిదారిన పరిపోతే అనర్థాలే కాదు ప్రమాదాలు జరుగుతాయి

● వెయ్యి రూపాయలతో హెల్మెట్ కొంటే రాజమార్గాన ప్రయాణించొచ్చు ● మీరంతేనా ..మీరు మారరా...... ● హెల్మెట్ ధారణ సామాజిక బాధ్యతగా ప్రజలు భావించాలి ● ఈ నెల ఒకటో తేదీ నుంచి 25 తేదీ వరకు 17 015 కేసులు నమోదు ● రూ 79 లక్షల 60 వేల 705 జరిమానాలు విధింపు ● విజయవాడ నగర ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్

విజయవాడ పశ్చిమ మే 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఒక్క వెయ్యి రూపాయల పెట్టి హెల్మెట్ కొంటే రాజమార్గంలో దర్జాగా తమ తమ వాహనాల పై ప్రజలు ప్రయాణించొచ్చని హెల్మెట్ లేకుండా దొడ్డిదారిలో ప్రయాణిస్తున్న వారు, జరిమానాలు తప్పించుకోడానికి రాంగ్ రూటులో వెళ్లి రోడ్డు ప్రమాదంలో తాము గాయాల పాలౌతూ ఎదుటివారిని గాయాల పాల్జేస్తూ ఇబ్బందులు పడుతున్న వారు తమ వాలకాన్ని మార్చుకోండని ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ హితవు చెప్పారు.విజయవాడ నగరంలో వాహనాల చోదకుల్లో ఇంకా మార్పు రావాలి..వారిలో మార్పుకోసం తాము నిర్విరామంగా పాటు పడుతున్నా ఇదంతా తమ సంక్షేమం కోసం అనే విషయాన్ని వాహనాల చోదకులు గుర్తించాలని విజయవాడ నగర ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఈ నెల 25 తేదీ వరకు విజయవాడ నగరంలో 17015 మందికి ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘన కు పాల్పడ్డారని రూ 79 లక్షల 60 వేల 795 లు జరిమానా విధించారు. వారిలో విజయవాడ వెస్ట్ ట్రాఫిక్ డివిజన్ పరిధిలోని వన్ ట్రాఫిక్ పోలీసులు, భవానిపురం ట్రాఫిక్ పోలీసులు సి ఐ లు ఉమామహేశ్వరరావు, ఎమ్ సురేష్, ఆర్ ఎస్ ఐ శివరామ కృష్ణ, ఎస్ ఐ లు బార్ల శ్రీధర్, ఎన్ వి ఆంజనేయులు అందరూ కలిపి 4054 మందికి జరిమానా విధించారని ఏ డి సి పి ప్రసన్న కుమార్ విడుదల చేసిన ఓ పట్టిక లో పేర్కొన్నారు. ఐతే 17015 టోటల్ చాలనల్లో రూ 79 లక్షల 60 వేల 705 లు వసూలు చేయాల్సిన ఉండగా 13916 కేసులు జరిమానా రూపంలో రూ 57 లక్షల 20 వేల 825 లు మాత్రమే వసూలు చేశామని ఏ డి సి పి విడుదల చేసిన పట్టికలో వివరించారు. ఇంకా పెండింగ్ లో వున్న 3105 మంది వద్ద జరిమానాలు వసూలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు వాహనాలు చోదకుల్లో ట్రాఫిక్ నిబంధనలు గురించి అవగాహన కల్పించ డానికి నిరంతరం కృషి చేస్తున్నామని ప్రజలు కూడా హెల్మెట్ ధరించడాన్ని సామాజిక బాధ్యత గా భావించాలని ఏ డి సి పి ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు.



# గిడుగు రుద్రరాజుకు నూతన బాధ్యతలు అప్పగింత

**మధ్యప్రదేశ్ రాష్ట్రంలో "సంఘటనసుర్జన్ అభియాన్" పరిశీలకులుగా నియమించిన పార్టీ అధిష్టానం**



**విజయవాడ: మే 26 (వార్తప్రభ )**మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం కోసం పార్టీని విస్త్రతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ పీసీసీ అధ్యక్షుడు, సీడబ్ల్యూసీ మెంబర్ గిడుగు రుద్రరాజును పార్టీ అధిష్టానం అదనంగా మరో బాధ్యతను అప్పగిస్తూ కీలక పదవిలో నియమించింది. ఈ మేరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియమాకానికై ఏఐసీసీ ఏర్పాటు చేసిన "సంఘటనసుర్జన్ అభియాన్" పేరుతో పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి విస్త్రతంగా తీసుకెళ్ళేందుకు తనను పరిశీలకులుగా నియమించినట్లు పార్టీ అధిష్టానం నుంచి సోమవారం సమాచారం అందినట్లు రుద్రరాజు తెలిపారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ, తనకు అప్పగించిన ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బోలపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు రుద్రరాజు ధన్యవాదాలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన గిడుగు రుద్రరాజుకు ఎపిసిసి డేలిగేట్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు ఉపాధ్యక్షుడు అడ్మిన్, ఆర్గనైజేషన్ కృష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున కోకా ఫణిభూషణ్, పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# ఓలెక్ట్రా గ్రీన్ టెక్ నికర లాభం 139.21 కోట్లు

● గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో 219 ఎలక్ట్రిక్ వాహనాల సరఫరా
● 36 శాతం పెరిగిన వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయం
● పన్నుకు ముందు లాభంలో 45 పెరుగుదల పన్ను తర్వాత లాభంలో 39 శాతం పెరుగుదల

**హైదరాబాద్, మే 26 (వార్తప్రభ )** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్?టెక్ లిమిటెడ్ (ఓ జి ఎల్) ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 139. 21 కోట్ల నికర లాభం నమోదు చేసింది. చివరి త్రైమాసికంలో పన్నుల చెల్లింపు తర్వాత లాభంలో 39 శాతం పెరుగుదల నమోదు చేసింది. సోమవారం జరిగిన ఓలెక్ట్రా బోర్డు అఫ్ డైరెక్టర్స్ సమావేశంలో గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం, పూర్తి సంవత్సరపు ఏకీకృత ఆర్థిక ఫలితాలను ఆమోదించి ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఒలెక్ట్రా 219 ఎలక్ట్రిక్ వాహనాలను పంపిణీ చేసింది, ఇది అంతక ముందు సంవత్సరంలో పంపిణీ చేసిన 131 వాహనాలతో పోలిస్తే 67 శాతం ఎక్కువ. 2024-25 ఆర్థిక సంవత్సరం క్యూ4లో ఆదాయం రూ. 448.92 కోట్లు నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో వాహనాల అధిక పంపిణీ ఫలితంగా ఈ గణనీయమైన ఆదాయ వృద్ధి నమోదైంది. ఇప్పటి వరకు కంపెనీ 2,718 ఎలక్ట్రిక్ వాహనాలను పంపిణీ చేసింది. ప్రస్తుతం ఒలెక్ట్రా వద్ద 10,022 బస్సు ఆర్డర్‌ల ఉంది . 2024-25 క్యూ4లో కంపెనీ వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయం రూ. 58.35 కోట్లకు చేరుకుంది, ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 36% గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. పన్నుకు ముందు లాభం గత ఆర్థిక సంవత్సరం రూ. 20.11 కోట్లతో పోలిస్తే శాతం వృద్ధితో రూ. 29.25 కోట్లకు పెరిగింది. పన్ను తర్వాత లాభం గత ఆర్థిక సంవత్సరం రూ. 14.89 కోట్లతో పోలిస్తే 39 శాతం వృద్ధితో రూ. 20.69 కోట్లుగా ఉంది.2025 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి కంపెనీ ప్రతి షేరుకు ఆదాయం (ఈపీఎస్ ) రూ. 16.92గా నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఓలెక్ట్రా ఆదాయం రూ. 1,801.9 కోట్లుగా ఉంది, ఇది 56 శాతం పెరుగుదల. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయం రూ. 276.32 కోట్లకు చేరుకుంది, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 49 శాతం గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. పన్నుకు ముందు లాభం గత ఆర్థిక సంవత్సరం రూ. 105.78 కోట్లతో పోలిస్తే 78 శాతం వృద్ధితో రూ. 187.88 కోట్లకు పెరిగింది. పన్నుల చెల్లింపు తరువాత లాభం గత ఆర్థిక సంవత్సరం రూ. 78.65 కోట్లతో పోలిస్తే 77శాతం వృద్ధితో రూ. 139.21 కోట్లుగా ఉంది.ఈ ఫలితాలపై ఒలెక్ట్రా గ్రీన్?టెక్ లిమిటెడ్ సి ఎం డీ కె. వి. ప్రదీప్ మాట్లాడుతూ, " 2024-25 ఆర్థిక సంవత్సరం క్యూ4 , పూర్తి సంవత్సరానికి మా ఏకీకృత ఆదాయం, లాభము పెరుగుదలను తెలిపేందుకు సంతోషిస్తున్నాము. మా తయారీ సామర్థ్యాన్ని పెంచడం మా సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడంపై మా దృష్టి కొనసాగుతుంది. మా ఆర్డర్ బుక్ బలీయంగా ఉంది. ముఖ్యంగా, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో మేము మా సరికొత్త సాంకేతిక పురోగతి అయిన బ్లేడ్ బ్యాటరీ టెక్నాలజీని ఆవిష్కరించాము. దాని అత్యాధునిక డిజైన్, అసాధారణమైన శక్తి సాంద్రతతో, బ్లేడ్ బ్యాటరీ మంచి ఫలితాలను అందిస్తుంది. ఇది పనితీరు, భద్రత విశ్వసనీయతను పెంచుతుంది. ఎలక్ట్రిక్ మొబిలిటీ పరిశ్రమలో మేము నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తున్నాము, కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తున్నాము." అన్నారు.

# చార్మినార్ అందాలకు ముగ్ధులైన ఆఫ్రికన్ డెలిగేట్ లు



**హైదరాబాద్ మే 26 (వార్తప్రభ )**హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్ధులయ్యారు.కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో5 రోజుల పర్యటన లో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పశ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్ లు హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట లను సందర్శించారు.ప్రొఫెసర్ సాయి గైడ్ గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండిచార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు నిర్మాణ నేపథ్యం తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు.అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు.సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు.మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు.ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది.

**దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం....దక్షిణాది మూలలు**
**శతాబ్దాలు గడిచిన మూలలు మరువని యోవానీ నాయుడు**
**పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున దక్షిణాఫ్రికా కంటెంట్ క్రియేటర్ యోవానీ నాయుడు**



యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు.పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది.యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు.వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్ళారు.తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది.తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు.కట్టు బొట్టు , సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ .... స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది.వెస్ట్రన్ , ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు.శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు.తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సంగారెడ్డి మే 26 (వార్తప్రభ )**పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న భారతీయ విద్యా మందిర్ పాఠశాల. పూర్వ విద్యార్థులు.సంగారెడ్డి పట్టణంలోని భారతీయ విద్యా మందిర్ పాఠశాలలో పదవ తరగతి 2000-2001 బ్యాచ్ విద్యార్థుల సమావేశం. సంగారెడ్డి పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం పూర్వ విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పూసల లింగ గౌడ్ మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులు కలుసుకోవడం చాలా సంతోషకర మన్నారు. ఈపాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పలు రంగాల్లో గొప్ప స్థానాల్లో ఉండటం విద్యార్థులు స్వయంకృషి తో పాటు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించటం అందరికీ సంతోషకరమైన విషయం అన్నారు విద్యతోపాటు సమాజ సేవలో కూడా ప్రతి వ్యక్తి ముందుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుకారం , చెన్నయ్య ,ప్రశాంత్ ,దుర్గా దాస్ ,వెంకటేశం , శివకుమార్ ,స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తమిళ హీరోకు తల నొప్పి తెచ్చి పెట్టిన మంచు మనోజ్!!

మంచు హీరో మనోజ్ దాదాపు దశాబ్ద కాలం తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన భైరవం సినిమాలో మంచు మనోజ్ ముఖ్య పాత్రలో నటించాడు. నారా రోహిత్ సైతం ఈ సినిమాలో కీలక పాత్రలో నటించిన విషయం తెల్సిందే. సినిమాను మే 30న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా ముగ్గురు హీరోలు తెగ సందడి చేస్తున్నారు. ముఖ్యంగా సుదీర్ఘ కాలం బ్రేక్ తర్వాత మంచు మనోజ్ నుంచి రాబోతున్న సినిమా కావడంతో అందరి దృష్టి ఆయనపై ఉంది. అందుకే ప్రమోషన్ సమయంలో ఆయనే ఎక్కువగా యాక్టివ్‌గా ఉంటే సినిమాకు బజ్ క్రియేట్ అవుతుందని భావిస్తున్నారు.సినిమాలో మంచు మనోజ్ పాత్ర ఏ మేరకు ఉంటుంది అన ఏ విషయంలో క్లారిటీ లేదు... కానీ ఆయన ప్రమోషన్‌లో బెల్లంకొండను డామినేట్ చేసి మరీ కనిపిస్తున్నారు అంటూ టాక్ వినిపిస్తుంది. ఏ పబ్లిసిటీ కార్యక్రమంలో అయినా మంచు మనోజ్ సందడి ఎక్కువగా ఉంటుంది. ముగ్గురు హీరోలు ఉన్నా అందులో మంచు మనోజ్ గోల కనిపిస్తూ ఉంది. తాజాగా భైరవం సినిమా యొక్క ప్రీ రిలీజ్ ఈవెంట్ వైభవంగా జరిగింది. ఆ ఈవెంట్‌లోనూ మంచు మనోజ్ మాట్లాడిన మాటలు అందరి దృష్టిని ఆకర్షించాయి. అంతే కాకుండా మనోజ్ సరదాగా తమిళ హీరో శింబుకు కాల్ చేసిన మాటలు, వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. ఆ సమయంలో శింబు ఫోన్ నెంబర్‌ను మంచు మనోజ్ లీక్ చేశాడు.మొదట మనోజ్ తన ఫోన్ నుంచి శింబు కు కాల్ చేశాడు. శబ్దం సరిగా వినిపించక పోవడంతో పక్కనే ఉన్న హీరోయిన్ ఫోన్ తీసుకుని శింబు ఫోన్‌కి కాల్ చేశాడు. అప్పుడు ఫోన్‌ను కెమెరా వైపు తిప్పి ఉంచి మాట్లాడటంతో లైవ్‌లో నెంబర్ టెలికాస్ట్ అయింది. ఇప్పటికీ యూట్యూబ్‌లో ఆ ఫోన్ నెంబర్ కనిపిస్తుంది. దాంతో నిమిషాల వ్యవధిలోనే శింబుకు ఫోన్ల మీద ఫోన్‌లు వచ్చాయట. మనోజ్ చేసిన పనితో శింబుకు వరుస కాల్స్ వచ్చి తలనొప్పి మొదలైందట. దాంతో శింబు కొంత సమయం ఫోన్ ఆఫ్ చేశారని కూడా తెలుస్తోంది. అదే సమయంలో నీ నెంబర్ లీక్ అయింది, నీ కోసం నేను కొత్త సిమ్ కార్డ్‌ను కొని పంపిస్తాను అని మనోజ్ సరదాగా అన్నాడు.కమల్ హాసన్ సర్ సినిమా థగ్ లైఫ్ లో ఆయనతో కలిసి నటించే అవకాశం దక్కించుకున్న శింబుకు మనోజ్ శుభాకాంక్షలు తెలియజేశాడు. కమల్ సర్‌తో కలిసి నటించే అవకాశం దక్కించుకోవడం చూస్తే జెలస్‌గా అనిపిస్తుందని లైవ్‌లోనే థగ్ లైఫ్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెప్పి తన మంచి తనంను మంచు మనోజ్ చూపించాడు. మొత్తానికి భైరవం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో జరిగిన ఈ సంఘటనతో శింబు ఫోన్ ఒక్కసారిగా బిజీ అయింది. శింబుకు తలనొప్పి కల్పించిన మంచు మనోజ్ నిజంగానే ఆయనకు కొత్త నెంబర్ ఇస్తాడా అనేది చూడాలి.

# సవాళ్ల మధ్య కళావతి ప్రయాణం!

కీర్తి సురేష్ అలియాస్ కళావతి జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఇప్పుడు తెలుగు, హిందీ, తమిళ్ అంటూ మూడు భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. అదనంగా బాలీవుడ్ లో వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. కెరీర్ ఆరంభంలో విధించుకున్న నియమ నిబంధలను పక్కనబెట్టి పని చేస్తోంది. గ్లామర్ కం రొమాంటిక్ పాత్రలకు సైతం సై అంటోంది. ఇండస్ట్రీ తన నుంచి ఏ కోరుకుంటుందో వంద శాతం అదే ఇవ్వడానికి తన వంతు ప్రయత్నం చేస్తోంది.వివాహం తర్వాత ఎన్నో మార్పులు చేసింది. భర్త నుంచి అన్నిరకాలుగా మద్దతు లభిస్తోంది. దీంతో కీర్తి కెరీర్ లో మరింతగా ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి అన్ని రకాలు ప్రయత్నాలు చేస్తోంది. రేయింబవళ్లు షూటింగ్ ల్లో పాల్గొంటుంది. హైదరాబాద్ టూ ముంబై, చెన్నై అంటూ పరుగులు తీస్తోంది. అవసరమైతే రెండు షిఫ్టులు పనిచేస్తోంది. తాజాగా ఈ ప్రయాణాన్ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ఒకేసారి మూడు భాషల్లో పనిచేయడం అన్నది ఎంతో సవాల్ తో కూడుకున్న పనిగా పేర్కొంది. అయినా నచ్చిన పనని మనస్పూర్తిగా స్వీకరించి పని చేస్తున్నట్లు తెలిపింది. ఇలా పనిచేయడం వల్ల నటనా ఫరిదిని విస్తరించినట్లు అవుతుందంది. కెరీర్ లో సవాళ్లు తనకు కొత్త కాదని...ఆరంభంలోనే ఎన్నో ఛాలెంజిగ్ రోల్స్ పోషించినట్లు గుర్తు చేసుకుంది.ఇప్పటికే టాలీవుడ్...కోలీవుడ్ లో ఫేమస్ అయిన నేపథ్యంలో బాలీవుడ్ సినిమాలపై మరింత ఏకాగ్రతతో పని చేస్తోంది.

# అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన

● డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరీ చేతుల మీదుగా ప్రారంభం ● వివరాలు వెల్లడించిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ● త్వరలోనే పట్టాలెక్కనున్న అఖండ గోదావరి, గండికోట పర్యాటక ప్రాజెక్టులు, సూర్యలంక బీచ్ ఆధునికీకరణ పనులు ● కుంభమేళా స్ఫూర్తితో 21 ప్రధాన పుణ్యక్షేత్రాల సమీపంలో పర్యాటకులకు తక్షణ వసతి సౌకర్యాలు కల్పించేలా చర్యలు ● రాష్ట్రంలో హెూమ్ స్టేలు, టెంట్ సిటీలు ఏర్పాటు, లీజుకు మండువా లోగిళ్ల తీసుకునేలా ప్రణాళికలు

**రాజమహేంద్రవరం: మే 26 (వార్తప్రభ )** జూన్ మొదటివారంలో అఖండ గోదావరి ప్రాజెక్టు పనులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని, పవిత్ర గోదావరి పుష్కరాలలోపే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం రాజమహేంద్రవరంలోని హుకుంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులు, సూర్యలంక బీచ్ తదితర పర్యాటక ప్రాజెక్టుల వివరాలను మీడియాకు వివరించారు.

**అఖండ గోదావరి ప్రాజెక్టుతో రాజమహేంద్రవరానికి మరింత పర్యాటక శోభ** పర్యాటకానికి ముఖ ద్వారమైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అఖండ గోదావరి ప్రాజెక్టు ద్వారా మరింత పర్యాటక శోభ సంతరించుకోనుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కేవలం ఒక ప్రాంతానికో, ఒక నియోజకవర్గానికో చెందనది కాదని రాజమహేంద్రవరంలోని హేవలాక్ బ్రిడ్జి, పుష్కరఘాట్, రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కడియం, కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాలకు సంబంధించిన సమగ్ర పర్యాటక ప్రాజెక్టు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు, సూచనల మేరకు అఖండ గోదావరి ప్రాజెక్టును సమగ్ర పర్యాటక ప్రాజెక్టుగా చేపట్టామన్నారు. అద్భుతమైన డీపీఆర్ తయారు చేసి రెండు మూడు పర్యాయాలు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసిన నేపథ్యాన్ని వివరించారు. ఈ అంశంలో సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎంపీ పురందేశ్వరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అఖండ గోదావరి ప్రాజెక్టుపై కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవం అన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కొన్ని పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అఖండ గోదావరి ద్వారా చారిత్రాత్మక హేవలాక్ వంతెనను ఆకర్షణీయంగా, సుందరంగా, పుష్కర్ ఘాట్ ను అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. బ్రిడ్జిలంకలో సుందరీకరణ పనులు చేపడుతున్నామన్నారు. కడియం నర్సరీల అందాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలన్నది తమ ఉద్దేశమన్నారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రాన్ని ప్రపంచ



పర్యాటకులు సందర్శించేలా తీర్చిదిద్దుతామన్నారు. నిడదవోలును, కోట సత్తెమ్మ ఆలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నామన్నారు.

**గండికోటకు మహర్దశ.. త్వరలోనే పట్టాలెక్కనున్న ప్రాజెక్టు** వైఎస్సార్ కడప జిల్లా గండికోట ప్రాజెక్టుకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే కేంద్ర సహకారంతో నిధులు మంజూరయ్యాయని, గండికోటను గ్యాండ్ కాన్యన్ ఆఫ్ ఇండియాగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. సాహస పర్యాటకంలో భాగంగా కొండలు, లోయలు సాహస కార్యక్రమాలు అనువుగా ఉన్నాయన్నారు.

**సూర్యలంక బీచ్ అభివృద్ధి స్పష్టమైన ప్రణాళికలు..జాతీయ పర్యాటక హబ్ గా సూర్యలంక బీచ్** బాపట్ల జిల్లాలోని అద్భుతమైన సూర్యలంక బీచ్ ను మరింతగా ఆధునికీకరించడానికి చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే కేంద్రం నుండి నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. అమరావతి రాజధానికి సమీపంలో ఉన్న సహజ సిద్ధమైన సూర్యలంక బీచ్ ఖ్యాతి మరింత పెంచుతామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఇక్కడ పనులు పూర్తయితే సూర్యలంక తీరం జాతీయ పర్యాటక హబ్ గా మారనుందన్నారు.

**త్వరలోనే ఏపీకి మరిన్ని కేంద్ర పర్యాటక ప్రాజెక్టులు** అడిగిన వెంటనే డీపీఆర్ లు తయారు చేసి ఇస్తున్న కారణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఏపీకి మరిన్ని ప్రాజెక్టులు ఇస్తామని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ చెప్పారని మంత్రి దుర్గేష్ తెలిపారు. నాలుగైదు ప్రాజెక్టులకు డీపీఆర్ లు సిద్ధం చేసుకొని ఉంచితే ఏది బాగుంటే ఆ ప్రాజెక్టుకు త్వరితగతిన ఆమోదం తెలుపుతామని చెప్పినట్లు మంత్రి వివరించారు. ప్రతి ఏటా పీపీపీ విధానంలో కొన్ని ప్రాజెక్టులు, రెండు మూడు కేంద్ర ప్రాజెక్టులు తీసుకు వచ్చేలా ప్రణాళిక రూపొందించామన్నారు.

**కుంభమేళా స్ఫూర్తితో 21 ప్రధాన పుణ్యక్షేత్రాల్లో టెంట్ సిటీలు ఏర్పాటు**కుంభమేళా స్ఫూర్తితో రాష్ట్రంలో 21 ప్రధాన పుణ్యక్షేత్రాల సమీపంలోని ప్రాంతాలను కలుపుతూ ఏర్పాటు చేసే సర్క్యూట్ లలో పర్యాటకులకు వసతి సౌకర్యం కల్పించేందుకు వీలుగా టెంట్ సిటీలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇటీవల పర్యాటక రంగ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలు, ఆదేశాలకు అనుగుణంగా వీటికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పర్యాటకులు రెండు మూడు రోజులు పర్యాటక ప్రదేశాల్లో గడిపేందుకు వీలుగా తొలి ప్రాధాన్యతగా టెంట్ సిటీలు,హెూమ్ స్టేలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండువాలోగిళ్లను లీజుకు తీసుకొని గ్రామాల్లో గడిపేలా చర్యలు చేపట్టామన్నారు. శ్రీశైలంలో అన్ని రకాల పర్యాటక ప్రదేశాలను పర్యాటకులు చూసేలా ప్రణాళికలు చేశామన్నారు. ఇప్పటికే స్టార్ హెూటళ్లకు కేబినెట్ ఆమోదం తెలిసిందన్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు.

# డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం

**- పంచాయతీ సెక్రటరీల అధ్యక్షుడిగా హరికృష్ణ..**





**గుడివాడ,మే 26 (వార్తాప్రభ) :** గుడివాడ డివిజన్ పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా వి. హరికృష్ణ ప్రధాన కార్యదర్శిగా టి. లక్ష్మణరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుడివాడ మండల పరిషత్ కార్యాలయంలో గుడివాడ డివిజన్ పంచాయతీ కార్యదర్శుల సంఘ ఎన్నికలు జరిగాయి. సంఘ ఉపాధ్యక్షులుగా బి. వి. రమణ, కె. వెంకటేశ్వరరావులు, సంయుక్త కార్యదర్శులుగా సి. వి.ఎల్.ఎస్. ఆలీ. ప్రసాద్, ది. సుస్మిత, కోశాధికారిగా కె. సురేష్ బాబు, కార్యనిర్వాహక సభ్యులుగా టి. సరస్వతి, వి.వినోద్, వి. లక్ష్మణరావు, ఎస్. నరేష్, కె. నాగరాజు, వి. రత్నాకరరావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సి.వి. సీతారామయ్య వ్యవహరించారు. ఎంపీడీవో డి.వై. విష్ణు ప్రసాద్, ఈవోపీఆర్డీ ఎస్. శ్రీనివాసరావు, మండలంలోని పంచాయితీ కార్యదర్శులు ఆర్ కోటయ్య, రామ్మోహన్ రావు, నరసింహారావు, ఎలీషా రావు మిక్కిలినేని సురేంద్ర చౌదరి, జనార్దన్ రావు, అవ్వమ్మ, సురేష్, సందీప్, సుధీర్ తదితరులు నూతన కార్యవర్గ సభ్యులను పుష్ప గుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన హరికృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవిని ఏకగ్రీవంగా అప్పగించిన తన తోటి ఉద్యోగులు మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, స్త్రీలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరం





**గుడివాడ,మే 26 (వార్తాప్రభ) :** అవనిగడ్డ శాసనసభ్యులు డా. మండలి బుద్ధ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నాగాయలంక సబ్ బ్రాంచ్ సహకారంతో నాగాయలంకలో రక్తదాన శిబిరం మరియు స్త్రీలకు ప్రత్యేకంగా క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో జనసేన నాయకులు కార్యకర్తలు, సబ్ బ్రాంచ్ ప్రతినిధులు, రక్తదానం చేయడం.. అదేవిధంగా 60 మంది స్త్రీలు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కేక్ కట్ చేసి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ రక్తదాన శిబిరాన్ని, మండవ బాలవర్ధన్, క్యాన్సర్ వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్థానిక ఎమ్మార్వో హరినాథ్ గారు రక్తదాన, వైద్య శిబిరాలని పర్యవేక్షించి యువత సేవా కార్యక్రమాలలో మరింత ముందుకు వెళ్లాలని ఈ కార్యక్రమం నిర్వాహకులు స్థానిక రెడ్ క్రాస్ చైర్మన్ భోగాది శివ విష్ణువర్ధన్ ను, తలసిల రఘు శేఖర్ ను, స్థానిక నాగాయలంక రెడ్ క్రాస్ సభ్యులను మరియు శివ విష్ణు మిత్ర బృందం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. 28 వ సారి రక్తదానం చేసినందుకు లేబాక కొండలుని, టి. శ్రీలక్ష్మిని, అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి వెంకటేష్‌ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ కొండపల్లి బాలాజీ, జిల్లా సెక్రెటరీ భవిరి శంకర్నాథ్, డి హనుమంతయ్య మెడికల్ ఆఫీసర్, జిల్లా కోఆర్డినేటర్ ఎస్ .హరికృష్ణ, డిసి చైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జున్, మండలి ఉదయ భాస్కర్, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, బండ్రెడ్డి మల్లికార్జున్, స్థానిక రెడ్ క్రాస్ సభ్యులు సింహాద్రి కృష్ణ ప్రసాద్, లేబాక నాగేశ్వరరావు, అంబటి గిరి ప్రసాద్, పరుచూరి చినబాబు, పిరాటి బలరాం, శిరీష, వడ్లమూడి రామకృష్ణ, బండ్రెడ్డి శ్రీనివాస్, కైతేపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఆఫీసు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**గుడివాడ,మే 26 (వార్తాప్రభ) :** సోమవారం రోజు ఉదయం గుడివాడ పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమములో ప్రజల నుండి మొత్తం 9 గ్రీవియన్స్ అప్లికేషన్స్ వచ్చియున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో ప్రాపర్టీ టాక్స్ గురించి 1, పెన్షన్ -1, రోడ్డు నిర్మాణం గురించి -2, శానిటేషన్ -2, మరియు టిడ్కో ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్లు - 3 అప్లికేషన్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమములో మునిసిపల్ కమీషనర్ ఎస్. మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాస రావు, మునిసిపల్ ఇంజినీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, అక్కౌంట్స్ ఆఫీసర్ జి.టి.నాయుడు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి. యేసు బాబు, సి.ఎమ్.ఎమ్, వివిధ సెక్షన్లు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ సమైక్యతను రక్షించుకుందాం !

**-సిపిఎం రాష్ట్ర నేత హరిబాబు**



**గుడివాడ,మే 26 (వార్తాప్రభ) :** గత పదకొండు సంవత్సరాల బీజేపీ పరిపాలనలో దేశం అన్ని రంగాలలోను వెనుకబడిందని సిపిఎం రాష్ట్ర నాయకులు యం. హరిబాబు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు శివానాగ మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమైక్యతా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రజలమధ్య మతం పేరుతో చిచ్చు పెట్టె లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. పహాల్గాం దుర్ఘటనకు మతం రంగు పులమటం దుర్మార్గమన్నారు. అనంతరం పాకిస్థాన్, భారత్ యుద్ధాన్ని తానే నివారించానని, ఇరుదేశాల సరిహద్దు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రకటిస్తే మోడీ నోరుమెదిపే సాహసం చేయలేదన్నారు. హెచ్1వీసా గడువు ముగిసిన భారతీయులను అమెరికా సంకెళ్లు వేసి పంపిస్తే కనీస నిరసన కూడా తెలుపని ప్రధాని, ఉగ్రవాదులదాడులను ఎన్నికల ప్రయోజనాలకు వాడుకోజూడటం సిగ్గుచేటన్నారు. మోడీ నిరంకుశ విధానాలను దేశంలోని లౌకిక ప్రజాతంత్రవాదు లంతా ఐక్యంగా ప్రతిఘటించి దేశసమైక్యతను, సమగ్ర తను కాపాడు కోవాలని పిలుపిచ్చారు. ఈ కార్యమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్సిపిరెడ్డి, ఐద్వా కృష్ణాజిల్లా ఉపాధ్యక్షురాలు పి. రజని, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు, సురేంద్ర, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, పలువురు లౌకిక వాదులు పాల్గొన్నారు.

## మానవతా వారీ ఆధ్వర్యంలో డా॥ మాగంటికి ఘన సత్కారం

**● వైద్య ఖర్చుల నిమిత్తం 5వేలు, విదార్థి రాకేష్‌కి మరో 5వేలు అందజేసిన మానవతా సంస్థ..**



**గుడివాడ,మే 26 (వార్తాప్రభ) :** ఆదివారం ఉదయం స్థానిక తొమ్మిదో వార్డులోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ కార్యాలయంలో ఆ శాఖ మాస సేవా కార్యక్రమాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మానవత సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను వివరించిన సంస్థ పెద్దలు, ప్రముఖ వైద్యుడు గుడివాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ ను సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఉన్నత విలువలతో వైద్యరంగంలో పదిమందికి సహాయం చేస్తూ విలువగా శిబిరాలు నిర్వహించడమే కాకుండా, అనేక స్వచ్ఛంద సంస్థల్లో ఉత్సాహంగా పాల్గొంటూ సామాజిక అంశాల్లో మాగంటి శ్రీనివాస్ చేస్తున్న సేవలను సంస్థ పెద్దలు కొనియాడారు. తాను రాజకీయాలకు, డబ్బుకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వనని, పేద వర్గాలకు వైద్య సేవలు అందిస్తూ, పదిమందికి మంచి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నానని సత్కార సమావేశంలో డాక్టర్ మాగంటి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మానవతా సంస్థకు రూ॥ 5వేలు వితరణ అందజేశారు. తరువాత నెలలో జరిగిన సేవా కార్యక్రమాల గురించి, ప్రజలు వినియోగించుకున్న ఫ్రీజరు బాక్సులను, శాంతి రథముల గూర్చి కార్యదర్శి నందమూరి పద్మజ తెలియజేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా వైద్య ఖర్చుల నిమిత్తం కొలుసు రాజు అనే వ్యక్తికి సంస్థ ఆధ్వర్యంలో సంస్థల 5వేలు, అలాగే విద్యార్థి రాకేష్ ప్రోత్సాహం నిమిత్తం మరో 5వేల చెక్కును డాక్టర్ మాగంటి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, గుడివాడ శాఖ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, అధ్యక్షులు అన్నపురెడ్డి గోపిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, జాయింట్ సెక్రటరీ చలువాది మోహనరావు, కార్యవర్గ సభ్యులు ఘంటసాల రామకృష్ణ, బచ్చు రాధకృష్ణ, పట్టణ ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, దుద్దు చిన్న, సాగిరాజు ఉదయభాస్కరరాజు, మానవతా డైరెక్టర్లు పిన్నమనేని రామచంద్రరావు, గుత్తా నళిని, రాఘవ మాస్టర్, మోకా మాధవరావు, ట్రెజరర్ చంద్రశేఖరరావు, సభ్యులు దుర్గా భవాని, శైలజ ఇతర మానవతా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సంఘం ఆధ్వర్యంలో మొదలైన యోగాంధ్ర మాసోత్సవము




**గుడివాడ,మే 26 (వార్తాప్రభ) :** యోగాంధ్ర మాసోత్సవములో భాగంగా సోమవారం ఉదయం స్థానిక కైకాల సత్యనారాయణ పురపాలక కళామందిరంనందు యోగాంధ్ర మాసోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ కమీషనర్ సింహాద్రి మనోహర్, అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు, మునిసిపల్ ఇంజినీర్ ఎ.ఎస్.ఎన్. ప్రసాద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి. యేసు బాబు, ఆఫీసు సిబ్బంది, సచివాలయ సెక్రెటరీలు, మెప్మా సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు. యోగా గురువులు అయినటువంటి కొడాలి సోమ సుందరరావు, వర్రే లీలావతి వార్ల అధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో సోలోయోగాసనములు, సూర్యనమస్కారములు, ప్రాణాయామము మరియు ధ్యానం గురించి చెప్పి చేయించుట జరిగినది. పురపాలక సంఘ పరిధిలోని అందరు ప్రజలు సచివాలయములలో మీకు సంబంధించిన సచివాలయ వార్డులలో సచివాలయ సిబ్బంది ద్వారా యోగా శిక్షణ తరగతులు గురించి రిజిస్ట్రేషన్లు చేసుకొనవలసినదిగా ఈ సందర్భంగా తెలియపరిచారు.

## ఉచిత మజ్జిగ పంపిణి కేంద్రం..



**గుడివాడ,మే 26 (వార్తాప్రభ) :** సోమవారం మధ్యాహ్నం ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారు బత్తెన శ్రీనివాస్ దాతగా ఉచిత మెగా మజ్జిగ క్యాంప్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ముఖ ద్వారం నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా బొగ్గరపు తిరుపతయ్య హాజరుకాగా పామర్తి కేశవ, ఎం. వీరశేఖర్, జి. రవీంద్ర కుమార్, చిన్నం గంగాధరరావు, అయితాగోపాలకృష్ణ, గంటా చంద్రశేఖర్, జవ్వాజిప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, సెక్రెటరీ ఎం .లక్ష్మీనారాయణ రెడ్డి లు పర్యవేక్షణలో నిర్వహించారు. చివరగా ప్రెసిడెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ ఉచిత మజ్జిగ కేంద్రాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలుగు భాషా సంస్కృతుల పేరెత్తితే మీ పేరే స్ఫూరిస్తుంది..

**● బుద్ధప్రసాద్ కు కంచి పీఠాధిపతి పూజ్యశ్రీ శంకర విజయేంధ్ర సరస్వతి స్వామి ప్రశంస.**

**● పుట్టినరోజు సందర్భంగా కంచి పీఠాధిపతి ఆశీస్సులు అందుకున్న ఎమ్మెల్యే దంపతులు.**






**అవనిగడ్డ,మే 26 (వార్తాప్రభ) :** తెలుగు నాట భాషా సంస్కృతుల గురించి ఆలోచించినప్పుడు ఎవరికైనా మొదటిగా స్ఫురించేది శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ పేరే అని కంచి పీఠాధిపతి పూజ్యశ్రీ శంకర విజయేంధ్ర సరస్వతి స్వామి ప్రశంసించారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి పర్యటనలో ఉన్న అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తిరుపతి శంకర మఠంలో స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కంచి పీఠాధిపతి పూజ్యశ్రీ శంకర విజయేంధ్ర సరస్వతి స్వామి మాట్లాడుతూ రాజకీయాలలో ఉంటూ సాహిత్య సేవ చేయడం ఆనందాన్ని కలిగించిందన్నారు. అవనిగడ్డ, హంసలదీవిలలో తాము జరిపిన పర్యటనను స్వామి వారు గుర్తు చేసుకున్నారు. కృష్ణా పుష్కరాల సందర్భంలో ప్రచురించిన కృష్ణాతీరం పుస్తకం గురించి స్వామి వారు ప్రత్యేకంగా గుర్తుచేసుకుని, కృష్ణా తీరం పేరిట వెబ్ సైట్ ఏర్పాటు చేసి దేశ విదేశాలలో ఉన్న కృష్ణా తీర వాసులను కలిపే గురుతర బాధ్యత కంచి మఠం చేపట్టనున్నట్లు స్వామి వారు తెలిపారు.

## ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ జన్మదిన వేడుకలు



**కోడూరు, మే 26 (వార్తాప్రభ) :** లింగారెడ్డి పాలెం గ్రామంలో అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ జన్మదిన వేడుకలను లింగారెడ్డి పాలెం ప్రధాన సెంటర్లోఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కూటమి నాయకులు భారీ కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో కూటమి నాయకులు. లింగారెడ్డి పాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ యర్రంశెట్టి శ్రీ దుర్గా, మాజీ పంచాయతీ సర్పంచ్ కడవకొల్లు నాంచారయ్య, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోట సుబ్బారావు, మరియు కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## కుంగిపోతున్న కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారి..!



**కోడూరు, మే 26 (వార్తాప్రభ) :** కోడూరు అవనిగడ్డ ప్రధాన రహదారి నిర్మాణం పూర్తిగా ముందే కుంగిపోతుంది. జయపురం కొత్తపాలెం గ్రామాల మధ్య రెండు చోట్ల 100 మీటర్ల మేరకు రోడ్ పంట కాలువ లోకి జారీ కుంగి పోతుంది. నిర్మాణ సమయంలో రోడ్ ప్రక్కన పంట కాలువ అంచున మట్టి తీసి రోడ్ ఎర్త్ వర్క్ చేయుట వలన నేడు రోడ్డు కుంగి పోతుందని మండల ప్రజలకు ఆందోళన చెందుతున్నారు. వెంటనే కుంగిపోతున్న ప్రదేశంలో రివర్మెంట్ వాల్ నిర్మించాలని వాహన దారులు కోరుచున్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారాలు..




**రాజాం, మే 26 (వార్తాప్రభ) :** రాజాం నియోజకవర్గం లోగల రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలంలో గల 10వ తరగతి పరీక్షల్లో ఆయా మండలాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 27 మంది విద్యార్థులకు రాజాం మానవతా శాఖ చిరు సత్కారాలు చేసింది. ఈ కార్యక్రమంలో మానవ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ , అధ్యక్షులు బివి బివి అచ్యుత కుమార్, కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, రాజాం మండల విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, సహాయ కారదర్శి పెంకి చైతన్యకుమార్, శాసపు సత్యనారాయణ, బొత్స జానకి రామ్, పండూరి వేణుగోపాల్, గట్టి పాపారావు, దామెర రాజా, జయదేవ్, బాల మురళి , కొత్తా సౌందర్య, వాసు మాస్టారు, జయకృష్ణ, రంగనాథం , పార్థసారథి, కోరాడ శివ, లక్ష్మంనాయుడు ,ఉప్పల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సాయి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి అవకాశం కలుగుతుందని తెలియజేశారు. ఎంఈఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు మిగిలిన విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తారని వారు కూడా బాగా చదువుకోవడానికి ప్రేరణ కలిగిస్తాయని తెలియజేశారు.

## హనుమాన్ దేవాలయం హుండీలు ఆదాయం లెక్కింపు



**హనుమాన్ జంక్షన్, మే 26 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సోమవారం స్వామివారి ఆలయంలో హుండీలు లెక్కింపు కార్యక్రమం జరిగినది. హుండీలు తెరిచి లెక్కించగా 10,80,452 /- లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవాలయ ఈఓ పితాని తారకెస్వరారావు తెలిపారు. ఈ ఆదాయం 67 రోజులకు గాను వచ్చినదని అన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారిగా ఏలూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి . సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరి శ్రీనివాసరావు ,వడ్డి వాసవి దేవి,గరికపాటి చంటి,వడ్డీ రాము అర్చకులు సేవా బృందం సిబ్బంది పాల్గొన్నారు .





సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు జన్మదినం సందర్భంగా అభినందిస్తున్న గుంటూరు శివా గ్రీన్ వ్యాలీ కమిటీ అధ్యక్షులు యుగంధర్, మాజీ అధ్యక్షులు భాస్కరరావు
**-గుంటూరు,మే 26 (వార్తాప్రభ) :**

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



**కోడూరు,మే 26 (వార్తాప్రభ) :** అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ జన్మదిన సందర్భంగా లైన్స్ క్లబ్ కోడూరు వారి ఆధ్వర్యంలో కోడూరులోని శ్రీ దాన శక్తి ఆర్యవైశ్య ప్రార్థన మందిరం నందు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం ఈ రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు,పీసీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.

# పీ ఎస్ హెచ్ ఎం. పోస్ట్ ను సర్వీస్ సీనియర్ కు ఇవ్వాలి

**● యు. పి. స్కూల్ లలో తెలుగు సబ్జెక్టు పోస్టును కేటాయించాలి. ● 2017 లో బదిలీలు అయిన ఉపాధ్యాయులకు 8సం. ల కు పూర్తి పాయింట్ లు ఇవ్వాలి. ● బదిలీల్లో గరిష్టంగా 8 సం.ల సీలింగ్ కొనసాగించాలి. ● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి**



**విజయవాడ,మే 26 (వార్తాప్రభ) :** పీ ఎస్ హెచ్ ఎం. పోస్ట్ ను సర్వీస్ సీనియర్ కు ఇవ్వాలి అనీ, యు. పి. స్కూల్ లలో తెలుగు సబ్జెక్టు పోస్టు ను కేటాయించాలనీ, 2017 లో బదిలీలు అయిన ఉపాధ్యాయులకు 8సం. ల కు పూర్తి పాయింట్ లు ఇవ్వాలి ఇవ్వాలనీ, బదిలీల్లో గరిష్టంగా 8సం. ల సీలింగ్ కొనసాగించాలి అనీ డైరెక్టర్ గారితో రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం లో విజ్ఞప్తి చేసినట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాసరావు లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రేషనలైజేషన్ మరియు బదిలీలకు సంబంధించిన ఈ క్రింది సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరినట్లు తెలిపారు. రేషనలిజేషన్ జీవో కు సంబంధించి సవరణ ఉత్తర్వులు తక్షణమే ఇవ్వాలి, ఉన్నత పాఠశాలలో గరిష్టంగా 32 బోధనా పిరియడ్లకు పరిమితం చేయాలి. సెక్షన్ సైజ్ కనీసం 45 గా ఉంచాలనీ, సర్ప్లస్ ఉపాధ్యాయులు లేకుండా పోస్టులను అన్ని పాఠశాలకు బదిలీలకు ముందే సర్దుబాటు చేయాలని వీటిని బదిలీల్లో అందుబాటులో ఉంచా లని విజ్ఞప్తి చేశారు.. డీఎస్సీ 2025 పోస్టులు అన్నింటిని ఉపాధ్యాయ బదిలీల్లో చూపించాలని ఏ ఒక్క పోస్ట్ ను బ్లాక్ చేయకూడదని విజ్ఞప్తి చేశారు.జిల్లా పరిషత్ యాజమాన్యం లో ఉన్న పోస్టులను ఇతర యాజమాన్యంలోకి మారుస్తున్నారని అపోహ ఉపాధ్యాయ వర్గంలో ఉంది జడ్పీ ఉపాధ్యాయులు సర్వీస్ రూల్స్ లేక గత 25 సంవత్సరాలుగా పదోన్నతులు లేక నష్టపోతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తూ జడ్పీ ఉపాధ్యాయ పోస్టులను ఇతర యాజమాన్యాల పరిధిలోకి మార్చటం తక్షణమే ఆపాలని విజ్ఞప్తి చేశారు..ప్రాథమికోన్నత పాఠశాలలో మాతృభాష తెలుగు ను బోధించడానికి సబ్జెక్టు టీచర్లు ను తప్పనిసరిగా కొనసాగించాలని ,ఇంగ్లీషు, హిందీ సబ్జెక్టులను కేటాయించి తెలుగు సబ్జెక్టును కేటాయించకపోవడం భావ్యం కాదని వెంటనే అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు సబ్జెక్టు పోస్టును కొనసాగించేలా మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా ఉన్నత పాఠశాల లేదా ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల వలన ఉపాధ్యాయులు రేషన్లైజేషన్కు గురి అయితే వారందరికీ వారు పని చేసే కేటగిరి కి సంబంధించి గరిష్ట పాయింట్లు అనగా 8 సం. లకు పాయింట్లు వచ్చేలా తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పౌజ్ కేటగిరీ వారికి ప్లేస్ లు కేటాయించేటప్పుడు, భార్య లేదా భర్త పనిచేసే స్థానానికి(స్టేషన్ కి) దగ్గరగా ఉండే పాఠశాలలో పోస్టులు మాత్రమే చూపేలా సాంకేతిక పరమైన మార్పులు చేయాలని గతంలో ఇచ్చిన గైడ్లైన్స్ తో పాటుగా స్పౌజ్ పాయింట్ లు దుర్వినియోగం కాకుండా ఇద్దరి సర్వీసు రిజిస్టర్ లలో రాసేలా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 7) ఎస్జీటీలకు బదిలీలు మాన్యువల్ గా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సాధ్యమైతే స్కూల్ అసిస్టెంట్లకు కూడా మాన్యువల్ గా బదిలీలు జరపటానికి గల అవకాశాలను పరిశీలించాలని కోరుతున్నాము. 8) మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్ట్ కు ఎవరైతే అంగీకరిస్తారో వారికి ప్రత్యేకంగా మాన్యువల్ కౌన్సిలింగ్ జరిపి కౌన్సిలింగ్ లో కోరుకోని స్కూల్ అసిస్టెంట్ లకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కూడా అప్లై చేయడానికి అవకాశం కల్పించాలని కోరారు.

## మహానాడుకు భారీగా తరలిరండి

**● తిరుపతి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్**




**తిరుపతి,మే 26 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జన్మదిన పురస్కరించుకుని టిడిపి మహానాడు 27, 28,29 న భారీ బహిరంగ సభ కు భారీగా తరలిరావాలని తిరుపతి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ పిలుపు నిచ్చారు. స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో సోమవారం తిరుపతి టిడిపి నాయకుల తో కలిసి ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు జన్మదిన పురస్కరించుకొని 27, 28 ,29 తేదీలలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఆనవాయితీగా జరుగుతోంది తిరుపతి నుంచి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నాలని కోరారు. నగరపాలక డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ తిరుపతి నుంచి భారీ ఎత్తున కూడా కడప మహానాడుకు తరలి వెళ్తున్నామని అదేవిధంగా జిల్లా మహానాడు, తిరుపతి మహానాడు విజయవంతంగా జరిగాయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లో ప్రజల మెచ్చే పరిపాలన కొనసాగుతూ ఉందని రాబోయే రోజుల్లో మహానాడు తీర్మానాల ద్వారా ఇంకా అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా 29వ తేదీన జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈతమాకుల హేమంత కుమార్ ,కట్టా జయరామ్ యాదవ్, రామారావు,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



**అవనిగడ్డ,మే 26 (వార్తాప్రభ) :** అవనిగడ్డ శాసనసభ్యులు, అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధప్రసాద్ పుట్టినరోజు వేడుకలను కూటమి శ్రేణులు, మండలి అభిమానులు అవనిగడ్డ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం బుద్ధప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, రక్తదాన శిబిరం, అన్నదానం,మజ్జిగ పంపిణీ,మొక్కల పంపిణీ,వస్త్రాల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఇదేవధంగా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎక్కడికక్కడ కేక్ కట్ చేసి ఒకరికొకరు అందించుకుని పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బుద్ధప్రసాద్ పుట్టినరోజు వేడుకలతో నియోజకవర్గంలో సందడి వాతావరణం నెలకొంది.



**తిరువూరు మున్సిపల్ ఉప ఎన్నిక జూన్ 2 తేదీన జరగనున్న నేపథ్యంలో చేపట్టబోయే భద్రత చర్యలు ఏర్పాట్లను పరిశీలించిన సెక్టార్-1,2ఎస్సైలు కేవిజివి సత్యనారాయణ, జి. వెంకటేశ్వరరావు..**

**–తిరువూరు,మే 26 (వార్తాప్రభ) :**

## ప్రకృతి వనరుల పరిరక్షణ సమితి నూతన కమిటీ ఏర్పాటు



**అమలాపురం,మే 26 (వార్తాప్రభ) :** గ్యాస్, చమురు, ఖనిజ, ప్రకృతి వనరుల పరిరక్షణ సమితి అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన కమిటీని ఏపీ రైతు సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ కె. సత్తిబాబు సోమవారం ప్రకటించారు. జిల్లా కన్వీనర్ గా ఉండవల్లి గోపాలరావు, కో కన్వీనర్ గా గండి ఏసు దాసు, జిల్లా కమిటీ సభ్యుడు జాలెం సుబ్బారావు, రాపాక రత్న రాజు, ఒంటెద్దు వెంకన్న నాయుడు, అయితా బత్తుల ఉమా మహేశ్వర రావు, బండారు రామ్మోహనరావు, దేవ రాజేంద్రప్రసాద్, పులపర్తి సురేష్ లను నియమించారు.ఈ సందర్భంగా సహజ వనరులు ప్రజల ఆస్తి యాజమాన్య హక్కు ప్రజలకు ఉండాలి,12వ ఆర్థిక సంఘం చెప్పినట్టు 50 శాతం వాటా సంబంధిత రాష్ట్రాలకు ఇవ్వాలి, భూములు కోల్పోయిన రైతులకు, పైపులైన్లు ఏర్పాటు చేసిన భూ యజమానులకు నష్టపరిహారం అందించాలి, పరిశ్రమలు ఏర్పాటు చేయాలి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి, కోనసీమ జిల్లా రాజోలు తాలూకా నగరం గ్రామ సమగ్ర అభివృద్ధి చేయాలి,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి, వంద పడకల ఆసుపత్రి నిర్మించి జిల్లా ప్రజలకు అందించాలి,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమల్లో భాగంగా ఖనిజాలపై రాష్ట్రాల పన్నులు వసూలు చేసే అధికారంపై పూర్తి స్వేచ్ఛనివ్వాలి,కోనసీమ సమగ్ర అభివృద్ధి కొరకు సి ఎస్ ఆర్ నిధులు కేటా యించాలి,భూమి క్రుంగి సముద్రం ముందుకు వచ్చిన నేపథ్యంలో ఉప్పు నీటికయ్యలుగా మారిన వరి పొలాలు, ఉప్పునీటి వలన చనిపోయిన కొబ్బరి చెట్లు రైతు లకు శాశ్వత పరిష్కారం కలుగ చేయాలి, ఓడల రేవు ప్రజల డిమాండ్లు అన్నింటినీ వేగవంతంగా పరిష్కారం చేయాలని, ఓపెన్ మైనింగ్ ఆదాయంలో స్థానిక సంస్థలకు దక్కాల్సిన ఆదాయం స్థానిక సంస్థలకు (పంచాయతీ, జిల్లా పరిషత్ ) లకు అందించాలని, తీర ప్రాంత భూములు కోతకు గురైన రైతులకు నష్టపరిహారం అందించాలి, ఈ డిమాండ్ల సాధనకు కృషి చేయాలని కమిటీ తీర్మానం చేసింది.గ్రామ, మండల, స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి సంయుక్తంగా ముందుకు సాగాలని కామ్రేడ్ సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు, పలు తీర్మానాలు చేసారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ముఖాముఖి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవానికి ఇచ్చిన మాట ప్రకారం తల తాకట్టుపెట్టయినా సరే ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులను విడుదల చేసితీరుతామన్నారు.ఒక్క రోజుకూడా ఇందిరమ్మ లబ్ధిదారుడు నిధుల కోసం ఎదురు చూడకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమచేస్తాం రాష్ట్రంలో ఇంతవరకు బేస్మెంట్ పూర్తి అయిన 5,682 ఇండ్లకు లక్ష చొప్పున రూ. 56.82 కోట్లు, గోడలు పూర్తి అయిన 497 ఇండ్లకు రూ. 2లక్షల చొప్పున రూ. 9.94 కోట్లు, స్లాబు పూర్తయిన 33 ఇండ్లకు 4లక్షల చొప్పున రూ. 1.32 కోట్లు విడుదల చేశామన్నారు. మొత్తంగా ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ. 68.08 కోట్లు అందజేశామని తెలిపారు గత సోమవారం మే 19 తేదీనాటికి బేస్మెంట్ పూర్తయిన 5140 ఇండ్లకు రూ. 51.40 కోట్లు అందజేశామని, ఈరోజున 1072 ఇండ్లకు రూ. 10.72 కోట్లు విడుదల చేశామన్నారు. దీంతో ఇంతవరకు బేస్మెంట్ పూర్తయిన 6212 ఇండ్లకు రూ.62.12 కోట్ల రూపాయిలను లబ్ధిదారులకు అందజేశామన్నారు. గోడలు పూర్తయిన ఇండ్లకు సంబంధించి గత సోమవారం వరకు 224 ఇండ్లకు రూ.2.24 కోట్లు విడుదల చేయగా ఈరోజు 306 ఇండ్లకు రూ. 3.06 కోట్లు విడుదల చేశామన్నారు.స్లాబులు పూర్తయిన 33 ఇండ్లకు ఈ రోజునచ రూ. 0.66 కోట్లు విడుదల చేశామని తెలిపారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో ప్రభుత్వం యొక్క పర్యవేక్షణ ఉంటుందేతప్ప నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం చేపట్టడం లేదు. లబ్ధిదారులు తమ స్థలానికి అనుగుణంగా తమకు ఇష్టమైన రీతిలో 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మించుకునే సౌలభ్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాదాపు 250 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ జరుగుతోందని, లబ్ధిదారులకు ఇంజనీర్లు నిర్మాణ పనుల్లో తగు సహకారాన్ని అందించాలని, వర్షాకాలంలో ఇబ్బంది పడకుండా లబ్ధిదారులను ప్రోత్సహించాలని మంత్రి పొంగులేటి సూచించారు.

# ఏళ్లనాటి సమస్య నరసింహ యాదవ్ చొరవతో పరిష్కారం





**తిరుపతి,మే 26 (వార్తాప్రభ) :** తాతాయగుంట గంగమ్మ దేవాలయం చుట్టుపక్కల చాలాకాలంగా నివాసాలు ఏర్పరచుకొని నివాసముంటున్న ప్రజలు నిషేధిత స్థలంలో ఉన్నారంటూ పలుమార్లు అధికారులు ఇబ్బందులు పెడుతూ ఉన్నారు . ఈ సమస్యను గంగమ్మ గుడి మాజీ చైర్మన్ చింతా భరణి యాదవ్ ఇన్చార్జి మంత్రివర్యులు అనగానే సత్యప్రసాద్ కి ,యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ దృష్టికి తీసుకెళ్లి వారి ద్వారా జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి 22a ని తొలగించడం జరిగింది. Ts no 4048 ను నిషేధిత జాబితా22A నుండి తొలగించినందుకు యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కలెక్టర్ ని మరియు జాయింట్ కలెక్టర్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చింతా భరణి యాదవ్ ,ఈతమాకుల హేమంత్ కుమార్, కట్టాజయరాం యాదవ్ ,చింతా రమేష్, చింతా మురళి ,చింత సురేష్ ,చింతా ప్రభాకర్, బాలాజీ గుప్తా, రమేష్ రెడ్డి ,చంద్ర ,చింతా రమణ, బాలాజీ మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# శ్రీసిటీని సందర్శించిన థాయిలాండ్ కాన్సుల్ జనరల్







**తిరుపతి,మే 26 (వార్తాప్రభ) :** చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ సోమవారం శ్రీసిటీని సందర్శించారు. తన భార్య నరఫాన్ అరిబార్గ్, కాన్సుల్ పిన్‌పాంగ్ చౌవాచాటాతో కలసి రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన ఆయనకు శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్‌మెంట్) బోడ్గన్ జార్జ్ శ్రీసిటీలోని థాయిలాండ్ పరిశ్రమ రాక్‌వర్త్ స్థాపన, ప్రస్థానాన్ని కాన్సుల్ జనరల్ బృందం దృష్టికి తెచ్చారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, అంతర్జాతీయ మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం మరియు వ్యాపార ప్రయోజనాలను వారికి వివరించారు. అలాగే రాష్ట్ర పారిశ్రామిక విధానం, తద్వారా నిర్మితమవుతున్న బలమైన తయారీ పర్యావరణ వ్యవస్థ గురించి కూడా వివరించారు. థాయిలాండ్ వ్యాపార ప్రతినిధులు శ్రీసిటీలోని వ్యాపార అవకాశాలను వీక్షించేలా చొరవ చూపాలని కాన్సుల్ జనరల్‌ను కోరారు. భారత్-థాయ్‌లాండ్ వ్యాపార సంబంధాలను పెంపొందించడంలో ఈ సందర్శన కీలక పాత్ర పోషిస్తుందన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దేశంలో మరిన్ని థాయ్ కంపెనీల రాకకు ఇది దోహద పడుతుందని తన ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోని బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థకు ప్రతిబింబంగా శ్రీసిటీని అభివర్ణించిన ఆయన, రెండు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడంలో శ్రీసిటీ అర్థవంతమైన పాత్ర పోషిస్తుందన్నారు.శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధి, ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలను అభినందించిన అరిబార్గ్, దీనిని ప్రపంచ పెట్టుబడులకు అనువైన అభివృద్ధి కేంద్రంగా వ్యాఖ్యానించారు. ఇక్కడ నెలకొన్న పెట్టుబడిదారుల అనుకూల వాతావరణం థాయ్ పారిశ్రామికవేత్తలను విశేషంగా ఆకర్షిస్తాయని అభిప్రాయపడ్డారు. భారతదేశంలో అవకాశాలను అన్వేషిస్తున్న థాయ్ వ్యాపారవేత్తలకు తప్పక శ్రీసిటీని సిఫార్సు చేస్తానని పేర్కొన్నారు. మొదటి రోజు పర్యటనలో శ్రీసిటీ అధికారులతో చర్చలు, పారిశ్రామికవాడ పరిసరాల వీక్షణతో పాటు స్థానిక రాక్‌వర్త్, మోండెలెజ్ పరిశ్రమలను ఆయన సందర్శించారు. కంపెనీ ప్రతినిధులతోను సమావేశమయ్యారు. రెండవ రోజు పర్యటనలో బ్లూస్టార్, మురుగప్ప గ్రూప్ కంపెనీలను ఆయన సందర్శించనున్నారు.

# యోగాంధ్ర పోటీల్లో పాల్గొనండి..

**● జూనియర్, యంగ్, సీనియర్ గ్రూప్ కేటగిరీల్లో పోటీలు ● గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీల నిర్వహణ ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,మే 26 (వార్తాప్రభ) :** యోగాసనాల విశిష్టత గురించి ఆలోచింపజేసేలా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు యోగాంధ్ర-2025 పోటీలను నిర్వహించి, విజేతలను సత్కరించడం జరుగుతుందని.. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో యోగా పోటీలు జరగనున్నాయని.. గ్రామస్థాయి విజేతలు మండల స్థాయికి, మండలస్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి అర్హత సాధిస్తారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానికి యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని.. గ్రామ, వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వంకు జరుగుతాయని.. ఔత్సాహికులు ఆయా గ్రామ పంచాయతీకార్యదర్శిని సంప్రదించాలని సూచించారు. యోగా స్లోగన్, యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ విభాగాల్లో పోటీపడాలనుకునే ఔత్సాహికులు తమ ఎంట్రీలను జూన్ 10వ తేదీలోగా ntrdistyogandhra-comp25@gmail.com మెయిల్‌కు పంపించాల్సి ఉంటుందన్నారు. తమ ఎంట్రీలతో పాటు పేరు, చిరునామా, మొబైల్ నంబరు తదితర వివరాలను తెలియజేయాలని, పోటీలకు సంబంధించి పూర్తి వివరాలకు 79818 78013 (డా. రత్నప్రియదర్శిని) నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. వివిధ పోటీల్లో విజేతలకు అవార్డుల ప్రదానం ఉంటుందని, ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# ఆవేదనను ఆలకించారు.. ట్రై సైకిళ్లు అందించారు..



**విజయవాడ,మే 26 (వార్తాప్రభ) :** దివ్యాంగుల ఆవేదనను ఆలకించి ఆపై సత్వరం స్పందించి మూడు చక్రాల సైకిలును అందజేసి జీవిత మార్గానికి బాటవేసిన జిల్లా యంత్రాంగం.. ప్రతి సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించే కార్యక్రమమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) దివ్యాంగుల జీవన మార్గానికి బాటలు వేసింది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లో ఒక కార్యక్రమాన్ని ముగించుకొని పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో దివ్యాంగుణ్ని చూసి చలించి అతని వద్దకు వెళ్లి అర్జీని స్వీకరించి అదేరోజు బాధితునికి మూడు చక్రాల సైకిల్‌ను అందించిన వార్తా కథనాన్ని చూసి అదే పరిస్థితిలో ఉన్న మరికొందరు తమకు కూడా న్యాయం జరుగుతుందనే ఆశతో మే 12వ తేదీన జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నగరంలోని 21వ డివిజన్‌కు చెందిన సింహాద్రి క్షీరవర్ధి, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడికి చెందిన అన్నవరపు వరప్రసాద్‌లు తాము నిరుపేద కుటుంబాలకు చెందినవారమని ఎలాంటి జీవనాధారం లేదని, నడవలేని స్థితిలో ఉన్న తమకు మూడు చక్రాల సైకిళ్లను అందజేసి ఆదుకోవాలని తద్వారా ఏదో ఒక జీవన మార్గాన్ని వెతుక్కుంటామని అర్జీలను సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా యంత్రాంగం దివ్యాంగుల అర్హతలను పరిశీలించి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను సమకూర్చడంపై జిల్లా రెవెన్యూ అధికారి దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల సహాయంతో సోమవారం కలెక్టరేట్‌లో ఇద్దరు దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందించారు. అతి తక్కువ సమయంలో తమకు ఉచితంగా వాహనాలు అందజేయడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

**పీజీఆర్ఎస్ ద్వారా 167 అర్జీల స్వీకరణ:** సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా 167 అర్జీలు స్వీకరించినట్లు డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 65, పోలీస్ 30, ఎంఏయుడి 14, పంచాయతీరాజ్ 6, సర్వే 4, డిఆర్‌డిఏ 5, వైద్య ఆరోగ్యం 2, హౌసింగ్ 8, ఏపీసీపీడీసీఎల్ 2, డ్వామా 2 , జలవనరులు 2, బీసీ కార్పొరేషన్‌కు 7, ఎస్‌సీ కార్పొరేషన్ 1, వ్యవసాయం 2, గ్రామ, వార్డు సచివాలయాలు 3, ఉపాధి కల్పన 1, మార్కెటింగ్ 2, ఆర్‌డబ్ల్యూఎస్ 1, ఆర్ అండ్ బీ 3, నైపుణ్యాభివృద్ధి 1, సాంకేతిక విద్య 1, విభిన్న ప్రతిభావంతులు 1, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 3, బ్యాంకింగ్ 1 అర్జీలు ఉన్నాయన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఆయా జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188